Arranged in a Dictionary Form

ప్రపంచ ప్రఖ్యాత సూక్తులు - లోకోక్తులు



అకారాది క్రమంలో

విషయానుక్రమణిక

అదృష్టం

★ అదృష్టవంతుడు సముద్రంలో పడ్డా, నోటిలో చేపతో తిరిగి రాగలడు. **- అరబ్**

★ ఎక్కడా మచ్చలేని పరిపూర్ణమైన తెల్లని ఆవు కంటే అరుదైనవాడు - అదృష్ట వంతుడు. **- జువెనల్**

★ అదృష్టం ఏ వ్యక్తినీ తెలివిమంతుడ్ని చెయ్యలేదు. **- సెనెకా**

★ అదృష్టం తనంత తానుగా వచ్చి తలుపు తడుతుందని అందరూ చెప్తుంటారు. నమ్మవద్దు. అది అవకాశం రూపంలో ఉంటుంది. దాన్ని వెంటాడు. స్వంతం చేసుకో ! అదే అదృష్టం అంటే. **- జాన్ వాట్సన్**

అవివేకి

★ వివేకులు తమ కాలాన్ని విజ్ఞాన సముపార్జనకు వినియోగిస్తారు. అవివేకులు చెడు అలవాట్లకు - నిద్రపోవడానికి తమ కాలాన్ని వినియోగిస్తారు. **- సంస్కృతసూక్తి**

అజ్ఞానం

★ అజ్ఞానమే అన్ని దురదృష్టాలకు హేతువు. ఏదో ఒకటి నేర్చుకోకపోవడం కంటే, అసలు పుట్టకుండా ఉండటమే మంచిది. **- ప్లేటో**

★ అజ్ఞానం సిగ్గెరుగదు. **- రూసో**

అనుమానం

★ అనుమానం ప్రవేశించే ద్వారం నుండే, ప్రేమ బైటికి వెళ్లిపోతుంది. **- థామస్ ఫుల్లర్**

అభివృద్ధి

★ ఆచారమనే మట్టి దేవతను బద్దలుకొట్టి, నూతన సత్యములను - నూతన ధర్మములను స్వీకరించినప్పుడే ఏ జాతి అయినా అభివృద్ధి చెందుతుంది. **- ఇబ్సన్**

అవకాశం

★ అదృష్టం మనకు మంచి తల్లిదండ్రుల్ని ప్రసాదించ వచ్చునేమో కాని, అవకాశంతో మనం మంచి స్నేహితులను సంపాదించుకోవచ్చు !

- వెలిలీ

అబద్ధాలు

★ అబద్ధాలు చెప్పేవారికి మంచి జ్ఞాపకశక్తి ఉండాలి. **- అల్జెర్నాన్ సిడ్నీ**

★ బాలుడి వరకు అబద్ధాలు చెప్పడం ఒక తప్పు. ప్రేమికుడి విషయంలో అదో కళ. బ్రహ్మచారికైతే అదొక సామర్థ్యం. స్త్రీ వరకు అయితే అబద్ధం చెప్పడం అనేది వారి ద్వితీయ స్వభావం. **- హెలెన్ రౌలాండ్**

★ అబద్ధం వల్ల ఒకరి ప్రాణం రక్షించబడితే, అది పాపం కాదు ..... పుణ్యం

- ప్రేమ్‌చంద్

అంగీకారం

★ విచారణకు భయపడి పారిపోయే వ్యక్తి, తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్లే ! **- సైరస్**

అధికారం

★ ఒక వ్యక్తి ఎలాటివాడో తెలుసుకోవాలంటే, అతడిని 'అధికారం'లో కూర్చోపెట్టి చూడు ! **- యుగోస్లావియా సామెత**

అనుభవం

★ తన తప్పుకు ప్రతివాడూ పెట్టుకొనే అందమైన పేరు .... అనుభవం

- ఆస్కార్ వైల్డ్

★ పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. అనుభవాలతో పండిన ముఖబింబం. **- బైరన్**

★ అనుభవం అనేది నమ్మకాన్ని ఇస్తుంది. కానీ కేవలం నమ్మకం అనేది అనుభవం కలిగించలేదు. **- సంస్కృత సూక్తి**

అపజయం

★ అపజయాలు వాస్తవాలను వెల్లడిచేస్తాయి. విజయాలు వాటిని దాచి ఉంచుతాయి. **- హోరేస్**

★ అహింస అనేది సర్వమానవులకు తల్లి లాంటిది. **- వర్ధమానుడు**

అవసరం

★ మనుషులకు తమ అవసరాలే గుర్తుంటాయి. తప్ప సామర్థ్యాలు గుర్తుండవు.

- నెపోలియన్

★ అడుగు తర్వాత అడుగు వేసుకుంటూనే ఏ నిచ్చెన అయినా ఎక్కడం అవసరం **- అర్బత్ నాట్**

★ అతి గొప్ప సత్యాలు అతి సరళంగా ఉంటాయి. **- ఛార్లెస్ డికెన్స్**

అభిప్రాయం

★ అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటికంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం★

- ఎడ్వర్డ్

అపార్థం

★ వినడంలో మనిషి తొందర పడాలి. కానీ మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

- జేమ్స్ జ్యూడిత్

★ అభ్యాసం లేని విద్య, జీర్ణం కాని భోజనం **- సంస్కృత సూక్తి**

అలవాటు

★ అలవాటు ఉత్తముడైన సేవకుని వంటిది. లేదా దుష్టుడయిన యజమాని వంటిది. **- ఫ్రాంక్లిన్**

★ అలవాట్లు అబ్బడం మన చేతిలోనే ఉంది. ఎలాంటి అలవాట్లు ఏర్పరచుకొంటే, అలా తయారవుతాము. **- నెహ్రూ**

★ మంచి అలవాట్లు, నీతి నియమాలు లేని యువకుడు, జీవితంలో ఒక లక్ష్యం అంటూ ఏర్పరచుకోకుండా సోమరిగా జల్సాగా కాలం గడుపువాడు అజ్ఞాని కంటే హీనం **- టి. హోవెన్**

★ ఏడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంత కాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు. - ఫ్రాంక్లిన్

అవినీతి

★ పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్ట మయ్యాయి. - నానీ పాల్కీవాలా

★ సింహ ద్వారం గుండా అవినీతి ప్రవేశించినపుడు, చట్టం పొగగొట్టాల్లోంచి పారిపోతుంది. - డెన్మార్క్ సూక్తి

అపరాధం

★ మౌనం ఎల్లప్పుడూ బంగారం కాజాలదు. అప్పుడప్పుడు అది అపరాధం అవుతుంది. - అసన్

ఆత్మ

★ సముద్రాలను దాటి వెళ్లేవారికి వాతావరణంలో మార్పు వస్తుంది కాని ఆత్మలో మార్పు రాదు. - హోరెస్

★ అన్నింటిని మించిన విజయం - ఆత్మ విజయం. - ప్లేటో

ఆత్మగౌరవం

★ కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మ గౌరవాన్ని కోల్పోడు. - జార్జి బెర్నార్డ్ షా

★ ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సుంటుంది. - రా.కృ.ప.హంస

ఆలోచన

★ ఆలోచన లేకుండా అధ్యయనం చేయడం పరమ దండగ. అధ్యయనం చేయకుండా ఊరకే ఆలోచించడం శుద్ధదండగ. - కన్‌ఫ్యూషియస్

★ మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి.... అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి. - విల్‌కిన్స్

★ ఒక పనిని చేసే ముందే బాగా ఆలోచించు ! ఒకసారి నిర్ణయం తీసేసుకున్నాక, ఆ పని సరిగ్గా చెయ్. - ఫ్రాన్సిస్

ఆరోగ్యం

★ ఆరోగ్యంకలవాడే యవ్వనవంతుడు. రుణంలేనివాడు ధనవంతుడు. - సంస్కృత సూక్తి

★ దృఢమైన ఆలోచనలు - ఆశలే మనల్ని మనుషులుగా తయారు చేస్తాయి. - టెన్నిసన్

★ ఆవేశపరులకు బ్రతుకొక ట్రాజడీ. ఆలోచించేవారికది కామెడీ - వాల్పోల్

ఆపద

★ సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు. - వివేకానంద

★ ఆపదలు రెండు రకాలు. ఒకరకం మనకు దురదృష్టాన్ని తెచ్చిపెడితే, ఇంకోరకం ఇతరులకు అదృష్టాన్ని ఆర్జించిపెడుతుంది. - ఆంబ్రోస్ బియర్స్

★ ఆపదలు వచ్చినప్పుడు సాహసంగా ఉంటే - సగం విజయం సాధించినట్టే. - ప్లాట్స్

ఆకారం

★ మనోహరమైన - సంతోషంతో కూడిన ఆకారం నిరంతరం ఉండే సిఫార్సు పత్రం. - ఫ్రాన్సిస్ బేకన్

ఆలస్యం

★ రెండుసార్లు ఆలోచించడం మానేసిన వ్యక్తి సాధారణంగా చాలా ఆలస్యం చేసిన వాడవుతాడు. - మెల్విన్ జోన్స్

★ ఒక సజ్జనుడిని చూసినపుడు అతడి ఆదర్శం ఉదాహరణంగా తీసుకొనేందుకు ప్రయత్నించండి. అలాగే ఒక చెడు వ్యక్తిని చూసినపుడు మీలో ఉన్న చెడు కోసం మీ హృదయాన్ని తడుముకుని చూసుకోండి. - కన్‌ఫ్యూషియస్

ఆధారం

★ ఆరోగ్యం శ్రమపైనే ఆధారపడి ఉంది. ఆరోగ్యంగా ఉండడానికి, శ్రమించడాన్ని మించిన రాజమార్గం లేదు. **- డబ్ల్యు. ఫిలిప్**

ఆటుపోట్లు

★ మనలోని ప్రేమ – శూన్యత అన్నవి సముద్రంలోని ఆటుపోట్లు లాంటివి. **- ఖలీల్ జిబ్రాన్**

ఆదరణ

★ అతిథులను ఆదరించడంలో అశ్రద్ధ తగదు... ఎందుకంటే అందులో కొందరు దైవసమానులుండవచ్చు ! **- బైబిలు**

ఆనందం

★ ఆనందం వస్తువులలో లేదు. అది మనసులో ఉంది. **- మోర్గాన్**

ఆకలి

★ ఆకలి వేసేవాడికి అన్నమే పరబ్రహ్మం **- గాంధీజీ**

ఆత్మశోధన

★ ఉదయాన్నే కొన్ని సదుద్దేశాలు నిర్ణయించుకోండి. సాయంత్రానికి ఆ రోజంతా మనసా వాచా కర్మణా మీరెలా ప్రవర్తించారో గుర్తు చేసుకోండి ఈ ఆత్మశోధన వల్ల మీరు ఎంత తరచుగా ఇరుగు పొరుగుల్నీ – భగవంతుడ్నీ నిర్లక్ష్యం చేశారో మీకే తెలుస్తుంది. **- థామస్ ఎ.కెంపిస్**

ఇష్టం

★ ఈ ప్రపంచం పూర్తిగా 'ఇష్టపడే జను'లతో నిండి ఉంది. ఎలా అంటే ..... కొందరేమో పనులు చేయడానికి ఇష్టపడతారు. మరి కొందరు అలా ఇష్టపడే వారిని పనిచేయ నివ్వడానికి ఇష్టపడతారు. **- రాబర్ట్ ఫ్రాస్ట్**

★ నేర్చుకోడానికి ఇష్టపడకుండా ఉండటం కంటే, ఏ విషయాలనైనా తెలుసుకోకపోవడం అన్నది మరీ అవమానకరమైన విషయం కాదు. **- రూత్ మెక్రీ**

ఇతరులు

★ ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం – అవిశ్వాసం అన్నవి మీపట్ల మీకున్న ఆత్మవిశ్వాసం – అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి. **- ఖలీల్ జిబ్రాన్**

ఇల్లు

★ ఇల్లు అనే చిన్న మాటలో ఎంతో మహత్యం ఇమిడి ఉంది. అక్కడే మరెక్కడా కానరాని సౌకర్యాలు, సుగుణాలు ఇమిడి ఉన్నాయి. **- సేథే**

★ విందులు జరిగే ఇంటికి వెళ్లడం కన్నా, విలాపాలు వినిపించే ఇంటికి వెళ్లడం మేలు. **- బైబిలు**

ఇద్దరు

★ అనుకోకుండా ఇద్దరు మిత్రులుగా తయారైతే మరో వ్యక్తి ఎక్కడో తన ఇద్దరు మిత్రులను పోగొట్టుకున్నాడని తెలుసుకోండి ! **- ఆడమ్స్**

ఇచ్చు

★ ఇచ్చే బహుమతి కంటే, ఇచ్చే విధానంలోనే గొప్పతనం ఉంది. **-సిసిరో**

ఇప్పుడే

★ సంతోషం ఒక్కటే మంచిది. దానికి తావు ఇక్కడే ! అందుకు సమయం కూడా ఇప్పుడే. అంతేకాదు ! సంతోషానికి దారి ఇతరుల్ని సంతోషపెట్టడమే ఇదే నా మతం. **- రాబర్ట్**

ఇతరత్రా

★ ఇతరులకు ఎంతవరకు ప్రేరణ ఇస్తుందనే కొలబద్ద ద్వారానే మనిషి కార్యక్రమాల గొప్పదనం కొలవబడుతుంది. **- టోట్బింగ్**

★ ఇతరులపై విజయాన్ని సాధించేవాడు బలవంతుడు. తనపై తానే విజయాన్ని సాధించే వ్యక్తి ఇంకా బలవంతుడు. **- టోట్బింగ్స్**

★ జ్ఞానం సంపాదించుకోవాలని అంతా కోరుకుంటారు. కానీ దానికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారే ఉండరు. - జువెనల్

★ నీ జీవితాన్ని ఇతరుల జీవితాలతో పోల్చకుండా అనుభవించు !

- కండోర్సెస్

★ ఇంగితజ్ఞానంతో కూడిన ధైర్యమే సద్గుణం అన్పించుకుంటుంది.

- సంస్కృత సూక్తి

★ ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నిన్ను గురించి మంచిగా మాట్లాడుకున్నట్టే ! - లాటిన్ సూక్తి

★ వివేకి ఇతరుల తప్పుల్ని గమనించి తన తప్పుల్ని సరిదిద్దుకుంటాడు.

- పబ్లిసియస్ సరస్

★ ముందు ఇతరులు చెప్పేది, మారు మాట్లాడకుండా వినడం అలవాటు చేసుకోవడం మంచి లక్షణం. - జర్మన్ సూక్తి

★ మనల్ని గురించి ఇతరులు పెద్దగా అనుకోరు అనే విషయం తెలిస్తే, మనల్ని గురించి వారే మనుకొంటున్నారన్న విషయాన్ని మనం పట్టించుకోం

- ఫ్రెంచ్ సూక్తి

★ డబ్బు తప్ప ఇతరత్రా ఏమీ లేనివాడే ప్రపంచంలో అందరికంటే నిరుపేద.

- ఫ్రాన్సిస్ బేకన్

పుస్తకాల గురించి ఇవి ఎవరివైనా విలువైన పలుకులు

★ నీ గదిలోని పుస్తకం నీకు నిత్యం మిత్రుడే - ఎల్.జె. పీటర్

★ వివేకి గ్రంథాలతో పాటు జీవితాన్నీ అధ్యయనం చేస్తాడు.

- లిన్ యుతాంగ్

★ మానవుడు సృష్టించిన వాటిలో అత్యద్భుతమైనది పుస్తకం. అలాగే దీన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడము కూడా ! ఇక ఈ పుస్తకాలు చదివే ప్రజలూ అద్భుతమైన వారే ! - మాక్సింగోర్కీ

★ వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు... సరిగ్గా వినియోగించుకోకపోతే వాటంత చెడ్డవీ మరేమీ లేవు. - వివేకానందుడు

★ చదవదగిన గ్రంథమెప్పుడూ కొనదగిందే ! - జాన్ రస్కిన్

★ చదవివుంటే బాగుండునే అనుకొంటూనే చదవలేకపోయిన గ్రంథం ఉద్గ్రంథం క్రిందే లెక్క - మార్క్ ట్వయిన్

★ తన పట్ల శ్రద్ధా సక్తులు ఉన్న తల్లిదండ్రులు, ఇంటినిండా పుస్తకాలు ఉంటే.. ఆ ఇంట్లో పిల్లలు ఏ విధంగానూ పేదవారు కారు.

- శామ్ లీవెన్సన్

★ పుస్తకాలు లేని గది, ఆత్మలేని శరీరం లాంటిది. - సిసిరో

★ పుస్తకాల కంటే కాలానికి ఎక్కువ తెలుసు. - ?

★ మనిషి ఆత్మ తాలూకు పరిశుద్ధ సారమే ఉత్తమ గ్రంథం - థామస్ కార్లైల్

★ విషం ఒకసారి మాత్రమే పని చేస్తుంది. కానీ చెడు గ్రంథం నిరంతరాయంగా ప్రజల మనసుల్ని కలుషితం చేస్తుంటుంది. - జాన్ ముర్రే

★ పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గది లాంటిది. - సిసిరో

★ జీవితం గురించిన వివేకాన్ని - విజ్ఞానాన్ని బోధించని గ్రంథాలు పనికి మాలినవి. - శామ్యూల్ జాన్సన్

★ ప్రతి పుస్తకంలోనూ అంతో ఇంతో అశ్లీలం ఉండవచ్చు !... ఒక్క టెలిఫోన్ డైరెక్టరీలో తప్ప - జి.బి.షా

★ కొన్ని గ్రంధాలు పైపైన చదవాలి. కొన్ని నిశితంగా పరీక్షించి మరీ చదవాలి. మరికొన్నిట్ని పై రెండు విధాలుగా చదివి ఊరుకోకుండా బాగా జీర్ణించుకోవాలి కూడా. **- బేకన్**

★ జీవిత చరిత్ర ప్రపంచంలోని అన్ని పుస్తకాలకంటే, ఉత్తమమైన విలువలు కల గ్రంధం. ఉత్తమ ప్రయోజన కరమైన పఠనానికి అది ఆదర్శం. **- కార్లయిల్**

★ చీకటిలో కూర్చొని ఏకాంతాన్ని తీయని పాటలతో ప్రతి ధ్వనింపచేసే కోకిల వంటివాడు కవి. **- షెల్లీ**

★ హృదయమే ఉత్తమ బోధకుడు
కాలమే ఉత్తమ గురువు
ప్రపంచమే ఉత్తమ గ్రంధం
భగవంతుడే ఉత్తమ నేస్తం. **- టాల్మడ్**

ఉదాహరణ

★ ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు. **- గోల్డ్‌స్మిత్**

ఉపయోగం

★ ఎక్కువగా చదవడం కాదు - ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు. **- వర్డ్స్‌వర్త్**

ఉదయం

★ సంతృప్తితో నిద్రపోవాలంటే ప్రతి ఉదయం దృఢ నిర్ణయంతో నిద్రలేవాలి. **- స్వామి శివానంద**

ఉత్తముడు

★ ఉత్తమ వ్యక్తి అవలంబించే మార్గం మూడు విధాలుగా ఉంటుంది. అతడు చింతలులేని సద్గుణ సంపన్నతను, కలవరపాటెరుగని స్వాతంత్ర్యాన్ని, ఎలాటి భయం లేని ధైర్యాన్ని పాటిస్తుంటాడు. **- కన్‌ఫ్యూషియస్**

అపజయం

★ అపజయాలు వాస్తవాలను వెల్లడిచేస్తాయి. విజయాలు వాటిని దాచి ఉంచుతాయి. **- హోరేస్**

★ అహింస అనేది సర్వమానవులకు తల్లి లాంటిది. **- వర్ధమానుడు**

అవసరం

★ మనుషులకు తమ అవసరాలే గుర్తుంటాయి. తప్పు సామర్థ్యాలు గుర్తుండవు. **- నెపోలియన్**

★ అడుగు తర్వాత అడుగు వేసుకుంటూనే ఏ నిచ్చెన అయినా ఎక్కడం అవసరం **- అర్బత్ నాట్**

★ అతి గొప్ప సత్యాలు అతి సరళంగా ఉంటాయి. **- ఛార్లెస్ డికెన్స్**

అభిప్రాయం

★ అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటికంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం★ **- ఎడ్వర్డ్**

అపార్థం

★ వినడంలో మనిషి తొందర పడాలి. కానీ మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు. **- జేమ్స్ జ్యూడిత్**

★ అభ్యాసం లేని విద్య, జీర్ణం కాని భోజనం **- సంస్కృత సూక్తి**

అలవాటు

★ అలవాటు ఉత్తముడైన సేవకుని వంటిది. లేదా దుష్టుడయిన యజమాని వంటిది. **- ఫ్రాంక్లిన్**

★ అలవాట్లు అబ్బడం మన చేతిలోనే ఉంది. ఎలాంటి అలవాట్లు ఏర్పరచుకొంటే, అలా తయారవుతాము. **- నెహ్రూ**

★ మంచి అలవాట్లు, నీతి నియమాలు లేని యువకుడు, జీవితంలో ఒక లక్ష్యం అంటూ ఏర్పరచుకోకుండా సోమరిగా జల్సాగా కాలం గడుపువాడు అజ్ఞాని కంటే హీనం **- జె. హోవెన్**

★ ఏడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంత కాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు. *- ఫ్రాంక్లిన్*

అవినీతి

★ పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్ట మయ్యాయి. *- నాని పాల్కీవాలా*

★ సింహ ద్వారం గుండా అవినీతి ప్రవేశించినపుడు, చట్టం పొగగొట్టాల్లోంచి పారిపోతుంది. *- డెన్మార్క్ సూక్తి*

అపరాధం

★ మౌనం ఎల్లప్పుడూ బంగారం కాజాలదు. అప్పుడప్పుడు అది అపరాధం అవుతుంది. *- అనన్*

ఆత్మ

★ సముద్రాలను దాటి వెళ్లేవారికి వాతావరణంలో మార్పు వస్తుంది కాని ఆత్మలో మార్పు రాదు. *- హోరెస్*

★ అన్నింటిని మించిన విజయం - ఆత్మ విజయం. *- ప్లేటో*

ఆత్మగౌరవం

★ కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మ గౌరవాన్ని కోల్పోడు. *- జార్జి బెర్నార్డ్ షా*

★ ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సుంటుంది. *- రా.కృ.ప.హంస*

ఆలోచన

★ ఆలోచన లేకుండా అధ్యయనం చేయడం పరమ దండగ. అధ్యయనం చేయకుండా ఊరకే ఆలోచించడం శుద్ధదండగ. *- కన్‌ఫ్యూషియస్*

★ మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి.... అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి. *- విల్‌కిన్స్*

★ ఒక పనిని చేసే ముందే బాగా ఆలోచించు ! ఒకసారి నిర్ణయం తీసేసుకున్నాక, ఆ పని సరిగ్గా చెయ్. *- ఫ్రాన్సిస్*

ఆరోగ్యం

★ ఆరోగ్యంకలవాడే యవ్వనవంతుడు. రుణంలేనివాడు ధనవంతుడు. *- సంస్కృత సూక్తి*

★ దృఢమైన ఆలోచనలు - ఆశలే మనల్ని మనుషులుగా తయారు చేస్తాయి. *- టెన్నిసన్*

★ ఆవేశపరులకు బ్రతుకొక ట్రాజడీ. ఆలోచించేవారికది కామెడీ *- వాల్పోల్*

ఆపద

★ సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు. *- వివేకానంద*

★ ఆపదలు రెండు రకాలు. ఒకరకం మనకు దురదృష్టాన్ని తెచ్చిపెడితే, ఇంకోరకం ఇతరులకు అదృష్టాన్ని ఆర్జించిపెడుతుంది. *- ఆంబ్రోస్ బియర్స్*

★ ఆపదలు వచ్చినప్పుడు సాహసంగా ఉంటే - సగం విజయం సాధించినట్టే. *- ప్లాట్స్*

ఆకారం

★ మనోహరమైన - సంతోషంతో కూడిన ఆకారం నిరంతరం ఉండే సిఫార్సు పత్రం. *- ఫ్రాన్సిస్ బేకన్*

ఆలస్యం

★ రెండుసార్లు ఆలోచించడం మానేసిన వ్యక్తి సాధారణంగా చాలా ఆలస్యం చేసిన వాడవుతాడు. *- మెల్విన్ జోన్స్*

★ ఒక సజ్జనుడిని చూసినపుడు అతడి ఆదర్శం ఉదాహరణంగా తీసుకొనేందుకు ప్రయత్నించండి. అలాగే ఒక చెడు వ్యక్తిని చూసినపుడు మీలో ఉన్న చెడు కోసం మీ హృదయాన్ని తడుముకుని చూసుకోండి. *- కన్‌ఫ్యూషియస్*

ఆధారం

★ ఆరోగ్యం శ్రమపైనే ఆధారపడి ఉంది. ఆరోగ్యంగా ఉండడానికి, శ్రమించడాన్ని మించిన రాజమార్గం లేదు. - *డబ్ల్యు. ఫిలిప్*

అటుపోట్లు

★ మనలోని ప్రేమ - శూన్యత అన్నవి సముద్రంలోని ఆటుపోట్లు లాంటివి. - *ఖలీల్ జిబ్రాన్*

ఆదరణ

★ అతిథులను ఆదరించడంలో అశ్రద్ధ తగదు.... ఎందుకంటే అందులో కొందరు దైవసమానులుండవచ్చు ! - *బైబిలు*

ఆనందం

★ ఆనందం వస్తువులలో లేదు. అది మనసులో ఉంది. - *మోర్గాన్*

ఆకలి

★ ఆకలి వేసేవాడికి అన్నమే పరబ్రహ్మం - *గాంధీజి*

ఆత్మశోధన

★ ఉదయాన్నే కొన్ని సదుద్దేశాలు నిర్ణయించుకోండి. సాయంత్రానికి ఆ రోజంతా మనసా వాచా కర్మణా మీరెలా ప్రవర్తించారో గుర్తు చేసుకోండి ఈ ఆత్మశోధన వల్ల మీరు ఎంత తరచుగా ఇరుగు పొరుగుల్నీ - భగవంతుడ్నీ నిర్లక్ష్యం చేశారో మీకే తెలుస్తుంది. - *థామస్ ఎ.కెంపిస్*

ఇష్టం



★ ఈ ప్రపంచం పూర్తిగా 'ఇష్టపడే జను'లతో నిండి ఉంది. ఎలా అంటే ..... కొందరేమో పనులు చేయడానికి ఇష్టపడతారు. మరి కొందరు అలా ఇష్టపడే వారిని పనిచేయ నివ్వడానికి ఇష్టపడతారు. - *రాబర్ట్ ఫ్రాస్ట్*

★ నేర్చుకోడానికి ఇష్టపడకుండా ఉండటం కంటే, ఏ విషయాలనైనా తెలుసుకోకపోవడం అన్నది మరీ అవమానకరమైన విషయం కాదు. - *రూత్ మెక్రీ*

ఇతరులు

★ ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం - అవిశ్వాసం అన్నవి మీపట్ల మీకున్న ఆత్మవిశ్వాసం - అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి. - *ఖలీల్ జిబ్రాన్*

ఇల్లు

★ ఇల్లు అనే చిన్న మాటలో ఎంతో మహత్యం ఇమిడి ఉంది. అక్కడే మరెక్కడా కానరాని సౌకర్యాలు, సుగుణాలు ఇమిడి ఉన్నాయి. - *గేథే*

★ విందులు జరిగే ఇంటికి వెళ్లడం కన్నా, విలాపాలు వినిపించే ఇంటికి వెళ్లడం మేలు. - *బైబిలు*

ఇద్దరు

★ అనుకోకుండా ఇద్దరు మిత్రులుగా తయారైతే మరో వ్యక్తి ఎక్కడో తన ఇద్దరు మిత్రులను పోగొట్టుకున్నాడని తెలుసుకోండి ! - *ఆడమ్స్*

ఇచ్చు

★ ఇచ్చే బహుమతి కంటే, ఇచ్చే విధానంలోనే గొప్పతనం ఉంది. - *సిసిరో*

ఇప్పుడే

★ సంతోషం ఒక్కటే మంచిది. దానికి తావు ఇక్కడే ! అందుకు సమయం కూడా ఇప్పుడే.. అంతేకాదు ! సంతోషానికి దారి ఇతరుల్ని సంతోషపెట్టడమే ఇదే నా మతం. - *రాబర్ట్*

ఇతరత్రా

★ ఇతరులకు ఎంతవరకు ప్రేరణ ఇస్తుందనే కొలబద్ద ద్వారానే మనిషి కార్యక్రమాల గొప్పదనం కొలవబడుతుంది. - *టోట్బింగ్*

★ ఇతరులపై విజయాన్ని సాధించేవాడు బలవంతుడు. తనపై తానే విజయాన్ని సాధించే వ్యక్తి ఇంకా బలవంతుడు. - *టోట్బింగ్*

★ జ్ఞానం సంపాదించుకోవాలని అంతా కోరుకుంటారు. కానీ దానికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారే ఉండరు. *- జువెనల్*

★ నీ జీవితాన్ని ఇతరుల జీవితాలతో పోల్చకుండా అనుభవించు ! *- కండోర్సెస్*

★ ఇంగితజ్ఞానంతో కూడిన ధైర్యమే సద్గుణం అన్పించుకుంటుంది. *- సంస్కృత సూక్తి*

★ ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నిన్ను గురించి మంచిగా మాట్లాడుకున్నట్టే ! *- లాటిన్ సూక్తి*

★ వివేకి ఇతరుల తప్పుల్ని గమనించి తన తప్పుల్ని సరిదిద్దుకుంటాడు. *- పబ్లిసియస్ సరస్*

★ ముందు ఇతరులు చెప్పేది, మారు మాట్లాడకుండా వినడం అలవాటు చేసుకోవడం మంచి లక్షణం. *- జర్మన్ సూక్తి*

★ మనల్ని గురించి ఇతరులు పెద్దగా అనుకోరు అనే విషయం తెలిస్తే, మనల్ని గురించి వారే మనుకొంటున్నారన్న విషయాన్ని మనం పట్టించుకోం *- ఫ్రెంచ్ సూక్తి*

★ డబ్బు తప్ప ఇతరత్రా ఏమీ లేనివాడే ప్రపంచంలో అందరికంటే నిరుపేద. *- ఫ్రాన్సిస్ బేకన్*

పుస్తకాల గురించి ఇవి ఎవరికైనా విలువైన పలుకులు

★ నీ గదిలోని పుస్తకం నీకు నిత్యం మిత్రుడే *- ఎల్.జె. పీటర్*

★ వివేకి గ్రంథాలతో పాటు జీవితాన్నీ అధ్యయనం చేస్తాడు. *- లిన్ యుతాంగ్*

★ మానవుడు సృష్టించిన వాటిలో అత్యద్భుతమైనది పుస్తకం. అలాగే దీన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడము కూడా ! ఇక ఈ పుస్తకాలు చదివే ప్రజలూ అద్భుతమైన వారే ! *- మాక్సింగోర్కీ*

★ వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు... సరిగ్గా వినియోగించుకోకపోతే వాటంత చెడ్డవీ మరేమీ లేవు. *- వివేకానందుడు*

★ చదవదగిన గ్రంథమెప్పుడూ కొనదగిందే ! *- జాన్ రస్కిన్*

★ చదివివుంటే బాగుండునే అనుకొంటూనే చదవలేకపోయిన గ్రంథం ఉద్గ్రంథం క్రిందే లెక్క *- మార్క్ ట్వయిన్*

★ తన పట్ల శ్రద్ధా సక్తులు ఉన్న తల్లిదండ్రులు, ఇంటినిండా పుస్తకాలు ఉంటే.. ఆ ఇంట్లో పిల్లలు ఏ విధంగానూ పేదవారు కారు. *- శామ్ లీవెన్సన్*

★ పుస్తకాలు లేని గది, ఆత్మలేని శరీరం లాంటిది. *- సిసిరో*

★ పుస్తకాల కంటే కాలానికి ఎక్కువ తెలుసు. *- ?*

★ మనిషి ఆత్మ తాలూకు పరిశుద్ధ సారమే ఉత్తమ గ్రంథం *- థామస్ కార్లైల్*

★ విషం ఒకసారి మాత్రమే పని చేస్తుంది. కానీ చెడు గ్రంథం నిరంతరాయంగా ప్రజల మనసుల్ని కలుషితం చేస్తుంటుంది. *- జాన్ ముర్రే*

★ పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గది లాంటిది. *- సిసిరో*

★ జీవితం గురించిన వివేకాన్ని - విజ్ఞానాన్ని బోధించని గ్రంథాలు పనికి మాలినవి. *- శామ్యూల్ జాన్సన్*

★ ప్రతి పుస్తకంలోనూ అంతో ఇంతో అశ్లీలం ఉండవచ్చు ! ... ఒక్క టెలిఫోన్ డైరెక్టరీలో తప్ప *- జి.బి.షా*

* కొన్ని గ్రంధాలు పైపైన చదవాలి. కొన్ని నిశితంగా పరీక్షించి మరీ చదవాలి. మరికొన్నిట్ని పై రెండు విధాలుగా చదివి ఊరుకోకుండా బాగా జీర్ణించుకోవాలి కూడా. *- బేకన్*
* జీవిత చరిత్ర ప్రపంచంలోని అన్ని పుస్తకాలకంటే, ఉత్తమమైన విలువలు కల గ్రంధం. ఉత్తమ ప్రయోజన కరమైన పఠనానికి అది ఆదర్శం. *- కార్లయిల్*
* చీకటిలో కూర్చొని ఏకాంతాన్ని తీయని పాటలతో ప్రతి ధ్వనింపచేసే కోకిల వంటివాడు కవి. *- షెల్లీ*
* హృదయమే ఉత్తమ బోధకుడు
కాలమే ఉత్తమ గురువు
ప్రపంచమే ఉత్తమ గ్రంధం
భగవంతుడే ఉత్తమ నేస్తం. *- టాల్మడ్*

ఉదాహరణ

* ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు. *- గోల్డ్‌స్మిత్*

ఉపయోగం

* ఎక్కువగా చదవడం కాదు - ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు. *- వర్డ్స్‌వర్త్*

ఉదయం

* సంతృప్తితో నిద్రపోవాలంటే ప్రతి ఉదయం దృఢ నిర్ణయంతో నిద్రలేవాలి. *- స్వామి శివానంద*

ఉత్తముడు

* ఉత్తమ వ్యక్తి అవలంబించే మార్గం మూడు విధాలుగా ఉంటుంది. అతడు చింతలులేని సద్గుణ సంపన్నతను, కలవరపాటెరుగని స్వాతంత్ర్యాన్ని, ఎలాటి భయం లేని ధైర్యాన్ని పాటిస్తుంటాడు. *- కన్‌ఫ్యూషియస్*

ఐక్యమత్యం

* ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని... విభేదాలు జనిస్తే పెద్ద పెద్ద దేశాలే సర్వనాశనమై పోతాయి. *- సాలస్ట్*

ఐ లవ్ యూ

* ప్రేమ యుద్ధం లాంటిది. మొదలు పెట్టడం ఎంతో సులభం. ముగించడం చాలా కష్టం. *- టాల్‌స్టాయ్*
* ప్రేమ పవిత్రమైనది. వివాహం - ప్రేమల మధ్య ఏ విధమైన పోలికలు లేవు. వివాహం కేవలం ఒక్కసారే ! ప్రేమ ఎన్నిసార్లయినా ఓ.కే. వివాహం ఒక శాశనం. ప్రేమ సహజం. *- మొపాసా*
* ప్రేమ అనే పదార్థమే సృష్టిలో లేనపుడు, ప్రేమ పొందే ప్రేయసి / ప్రేమ పొందే ప్రియుడు అనే భావం అర్థరహితమైనది. *- టాల్‌స్టాయ్*
* ప్రేమ అనేది రహస్యంగా ఉండకపోతే, దానివల్ల ఆనందం కలగదు. *- అఫ్రాబెన్*
* అదృష్టం గానీ, ప్రేమగానీ ధైర్యం గల వారికే దక్కుతాయి. *- లాటిన్ సూక్తి*
* ప్రజల్ని ప్రేమించలేనివాడు ఎన్నటికీ దేశభక్తుడు కాదు. కాలేడు. *- ప్రకాశంపంతులు*
* ప్రేమను పంచేందుకు భగవంతుడు సర్వాంతర్యామికాలేక తల్లుల్ని సృష్టించాడు. అదీ భగవత్ ప్రేమ. *- ఆర్యపుత్ర*
* ప్రేమికుడిని ప్రపంచం అంతా నెమ్మదిగా ప్రేమిస్తుంది. *- ఎమర్సన్*
* అన్ని రకాల ప్రేమలలో నీచమైనది డబ్బు పట్ల ప్రేమ *- యంగ్*

ఒక్కొక్కటి

★ భాష ఒక నగరం లాంటిది. ఆ నగరాన్ని నిర్మించడానికి ప్రతీ వ్యక్తీ ఒక్కొక్క రాయి తెచ్చాడు. - ఎమర్సన్

ఒకరంటే

★ ప్రేమికులు ఒకరంటే ఒకరికి విసుగు పుట్టక పోవడానికి కారణం.... వారు ఎంతసేపూ తమ గురించి చెప్పుకోవటమే ! - రోఫ్ ఫోకాల్డ్

ఒంటరి

★ వయసు పెరుగుతున్న కొద్దీ, జీవితంలో కొత్త స్నేహాలకు అవకాశం ఉండదు. ఎందుకంటే ..... వయసు పెరుగుతున్న కొద్దీ మనిషిని ఒంటరితనం కమ్ముకుంటుంది. - జాక్సన్

★ అందరూ జోక్యం చేసుకునే విషయం ఏ ఒక్కరి స్వంత విషయమూ కాదు. - సిసిరో

ఒకటి

★ తమ వద్ద ఉన్న సంపదను మెదడులో జమ చేస్తే దానిని ఏ ఒక్కరూ దొంగిలించలేరు. విద్యా పరమైన పెట్టుబడికి ఉత్తమం అయిన వడ్డీ లభిస్తుంది. - బెంజమిన్ ఫ్రాంక్లిన్

★ ప్రతిభ ఒకటేశాతం ప్రేరణయితే, 99 శాతం చెమట ఓట్చడం అవుతుంది. - జాన్సన్

★ దగ్గరకు రావడం ప్రారంభం కాగా, ఒకటిగా ఉండడం ప్రగతి అవుతుంది. కలిసి పన్చేయడం విజయపథం అవుతుంది. - హెన్రీ ఫోర్డ్

ఒత్తిడి

★ ప్రజాభిప్రాయపు ఒత్తిడి అన్నది వాతావరణ పీడనం లాంటిది. మనం దాన్ని చూడలేం కాని, ప్రతి చ॥అంగుళానికి 16 పౌండ్లుగా ఉంటుంది. - జేమ్స్ రస్సెల్

★ ఒక రాజ్యంలో నివశించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యం కాదు. - బార్కర్

ఒక

★ ఒక ప్రక్క శరీర దారుఢ్యం ఉన్న వాళ్లు తినడానికి తిండీ - చెయ్యడానికి పనీ లేక అల్లాడుతుంటే మనం కడుపునిండా తిని గుర్రు కొట్టడానికి సిగ్గుపడాలి. - గాంధీజీ

★ ఒక తెలివి తక్కువ స్త్రీ ఒక తెలివైన పురుషుడ్ని అదుపులో పెట్టవచ్చు ! కాని అతి తెలివైన స్త్రీని అదుపులో పెట్టడానికి పురుషుడు మూర్ఖుడై ఉండాలి. - రుడ్‌యార్డ్ కిప్లింగ్

★ నాటకంలో మొదటి అంకం గోడమీద వ్రేలాడుతూ ఉండే ఒక తుపాకీ లాంటిది. నాటకం పూర్తయ్యేలోగా ఆ తుపాకీ ఒక సారైనా పేలి తీరాలి. - చెహోవ్

★ స్నేహమన్నది రెండు దేహాల్లో ఉండే ఒకే ఒక ఆత్మ - అరిస్టాటిల్

★ జీవితం ఒక పండుగలాంటిది. అయితే - వివేకవంతులకు మాత్రమే ! - ఎమర్సన్

★ ఒక వ్యక్తి పేదరికాన్ని సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదన గాని - ఆదాయంగాని కాదు. అతడి ఆదాయానికీ - ఖర్చుకీ మధ్యలో ఉన్న వ్యత్యాసం. అంతే ! - డేనియల్

★ ఏ పని అయినా తరచు చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది. - ఎడ్వర్డ్స్

★ పిరికివాళ్లు కూడా చేయగల ఒకే ఒక్క సాహస కృత్యం పెళ్లి చేసుకోవడం. - వోల్టేర్

ఓర్పు

★ ఓర్పు లేని మనిషి నూనెలేని దీపం వంటివాడు. - అంద్రూస్ సిగోనియో

★ ఓర్పు అన్నింటికీ మూలం. గుడ్డు పొదిగి నపుడే పిల్ల వస్తుంది. బద్దలు కొడితే కాదు! - ఆర్నాల్డ్ గ్లాస్గో

★ వినదగు నెవ్వరు చెప్పిన-వినినంతనె వేగ పడక వివరింపదగును. - సుమతీశతకర్త

ఓం

★ ఓంకారానికి వంద అర్థాలు కనీసం ఉన్నాయి. అందులో 'ప్రేమ' అనేది ఒకటి. - సంస్కృత సూక్తి

★ అవధులు దాటితే ఓర్పే పిరికితనం అన్పించుకుంటుంది. - గాంధీజీ

★ ఓర్మి లేని మనిషి నూనె లేని దీపంతో సమానం. - మేరీ బెకర్ ఎడ్డి

★ ఓర్పు చేదుగానే ఉంటుంది. కానీ దాని ఫలితం మాత్రము మధురంగా ఉంటుంది. - రూసో

★ ఓరిమికి అపారమైన శక్తి ఉంది. దండించే అధికారం ఉన్నా దండించక పోవడం నిజమైన ఓర్మి - ఎమ్.కె. గాంధీ

★ ఓర్పుతో నిరీక్షించగల వారికే కోరినవి సమకూరుతున్నాయి. - రాబెన్

★ తరగని ఆనందాన్ని ప్రసాదించే ఖజానా ద్వారాలను ఓపిక తెరుస్తుంది. - ఫ్రెంచ్ సూక్తి

★ చేయగలిగిన వాడు చేస్తాడు. చేయలేని వాడు ఓపికగా బోధిస్తాడు. - బెర్నార్డ్ షా

. విజయానికి కావలసిన సూత్రాన్ని చెప్పేకంటే ఓటమి క్కావలసిన సూత్రం చెప్పడం సులభం. - హెర్బర్ట్ బే అర్డ్ స్వోపే

ఓటమి

★ ఓటమి గురించి భయపడకండి ! ఒక మంచి కారణం కోసం ఓడిపోవడం అన్నది గెలుపునకు మరింత చేరువలో ఉండడం అవుతుంది. - హెచ్.డబ్ల్యు. బిచర్

★ అంతరంగపు ఓటమి తప్పితే, మరెలాంటి ఓటమి లేదు. ఉద్దేశపరమైన అంతరంగిక బలహీనత తప్ప మనం దాటలేని అడ్డంకులంటూ ఏవీ లేవు. - ఎమర్సన్

★ గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసిందంతా ధైర్యమే! - మెక్ డొనాల్డ్

★ మన గొప్ప కీర్తి ఓటమి పొందకుండా ఉండడంలో లేదు. కాని ప్రతి ఓటమి వెనుక మళ్లీ ప్రయత్నించడంలోనే మన గొప్ప కీర్తి ఉంది. - కన్ఫ్యూషియస్

★ మోసం చేయడం కంటే ఓటమిని పొందడమే గౌరవ దాయకమైన విషయం. - అబ్రహాంలింకన్

★ జయం అంతిమమైనది కానట్టే, ఓటమి అన్నది ప్రమాదకరమైనది కాదు. ధైర్యమే గణనలోకి తీసుకోవలసిన విషయం. - అరిస్టాటిల్

★ మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు. - వినోబాభావే

ఓటు రాజకీయం

★ పేద ప్రజల నుండి ఓట్లను - ధనవంతుల నుండి ప్రచారానికి ధనాన్ని పొందుతూ, ఒకర్ని మరొకరి నుంచి కాపాడతానని మాట ఇచ్చే సున్నితమైన కళని రాజకీయం అంటారు. - ఆస్కార్ అమెరింగర్

ఔన్నత్యం

★ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నీ వినియోగించు కోవడమే వివేకం - గాంధీజీ

★ ఔన్నత్యం సంపదవల్ల రాదు. సద్గుణాల వల్ల వస్తుంది. - గాంధీజీ

★ నేను ఈ రోజున ఇంత ఉన్నతంగా ఉన్నానంటే దానికి కారణం ... నేను నా పూర్వీకుల భుజ స్కంధాల మీద నిలబడటమే ! - న్యూటన్

★ అభిరుచి కాదు..... మనిషి వైఖరియే అతడికి ఔన్నత్యాన్ని నిర్ణయిస్తుంది. - మిరండా

★ ఔను.....మనలో చాలామందికి ఏమీ తెలియదు. తెల్సిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం ! ఇదేమన అజ్ఞానం - సోక్రటీస్

★ పురుషుల బలహీనత ఎక్కడ ఉందో స్త్రీ బాగా గ్రహిస్తుంది. కాని అతడి ఔన్నత్యం ఎక్కడ ఉందో అంత త్వరగా గ్రహించలేదు. - ***ఠాగూర్***

★ ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే, ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యత నిస్తాడు. - ***సెనెకా***

★ వయస్సు ప్రేమ లాంటిది ఔనన్నాకాదన్నా బైటపడిపోతుంది. - ***డెక్కర్***

ఔషధం

★ కల్లాకపటం లేని నవ్వే ఉత్తమ ఔషధం - ***సిసిరో***

ఔన్సు

★ ఒక పౌండ్ చదువు కంటే ఒక ఔన్స్ విచక్షణా జ్ఞానం మంచిది. - ***ఆడమ్స్***

అంతరాత్మ

★ ఈ ప్రపంచంలో మిమ్మల్ని మీరు సరిదిద్దుకోడానికి ఒకే ఒక మార్గం ఉంది. అదే అంతరాత్మ. - ***ఆల్డస్ హక్స్‌లీ***

★ చాలామంది తమ అంతరాత్మలోకి వచ్చే గొప్ప ఆలోచనల్ని నిర్లక్ష్యం చేస్తారు. కాని అవే ఆలోచనలు ఎదుటి వారిలో చూసి, అంతగొప్ప ఆలోచన వచ్చినందుకు ఆశ్చర్యపోతారు. - ***సోమర్‌సెట్ మామ్***

★ అంతరాత్మే మనిషిని సరైన దార్లోకి మళ్లించి కార్యోన్ముఖునిగా చేస్తుంది. అందుకే ప్రతి వారికి అంతరాత్మ అతి ముఖ్యం - ***భగవద్గీత***

★ ప్రపంచంలోని మేధావులందరికన్నా, ఒక మంచి అంతరాత్మగల వ్యక్తి గొప్పవాడు. - ***బల్వర్ లిటన్***

★ ఒకరిని సేవించడం అనేది చక్కని పనే! అయితే దాన్ని సంతోషంతో, పరిపూర్ణ హృదయంతో, అరమరికల్లేని అంతరాత్మ సాక్షిగా చెయ్యాలి. - ***పెరల్ ఎస్. బక్***

★ శాంతంగా - నిబ్బరంగా ఉండగలగడం నిజమైన అంతరాత్మ శక్తి - ***వివేకానంద***

అందం

★ ఒక అందమైన పనిముందు, ప్రపంచపు అన్ని అందమైన భావనలూ దిగదుడుపే ! - ***జె.ఆర్. లోనెల్***

★ ప్రపంచంలోని అన్ని అందమైన భావాలు, ఒక అందమైన పనికంటే తక్కువే ! - ***రుఢాల్ఫ్***

★ ఆనందాన్ని మించిన అందాన్నిచ్చే సౌందర్య సాధన మరొకటి లేదు. - ***సిసిరో***

★ సృష్టిలో పిల్లల సృష్టే అతి అందమైనది. అతి దివ్యమైనది కూడ. - ***విలియం కాంటన్***

అందరూ

★ అందరి పట్ల మర్యాదగా వ్యవహరించు ! ఎక్కువ మందితో కలిసి మెలిసి వ్యవహరించు ! కొద్ది మందితో పరిచయాన్ని పెంచుకో. ఒక్కరితో స్నేహితుడుగా ఉండు ! ఎవరికీ శత్రువు కావద్దు. - ***ఫ్రాంక్లిన్***

★ అంతా ఆత్మ విశ్వాసం గల వాళ్లున్న జట్టు తప్పకుండా విజయం సాధించగలదు. - ***డ్రైడెన్***

★ అందరి వద్దా ఓర్పును ప్రదర్శించు. ముఖ్యంగా నీతో నువ్వు ఓర్పుగా వ్యవహరించు ! - ***సంస్కృత సూక్తి***

★ తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాలవారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు. - ***మెకాలే***

★ సమర్థులైన వారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు. - ***రాధాకృష్ణన్***

★ మనుషులు చనిపోయేటప్పుడు ధనం వెంటరాదు. చుట్టాలు, స్నేహితులు శ్మశానం వరకే వస్తారు. చేసిన పాపం - పుణ్యం మాత్రమే అందరికీ వెంట వస్తాయి. - ***సూక్తి సుధ***

★ అందరూ నిన్ను అవమానిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మంచిది కాదు. కాని అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మాత్రం చాలా అరుదైన విషయం. **- సెయింట్ బెర్నార్డ్**

★ ఆరంభంలో ప్రతీదీ ఆర్భాటంగానే ఉంటుంది. కాని.... పొగడ్త ఎక్కడ్నించి అంతం అవుతుందో, అదే హుందాతనం ప్రారంభం. **- యంగ్**

అంతం

★ అంతంకాదు ఇది.....అంతానికి ఆరంభమూ కాదు.....ఆరంభానికి అంతం కావచ్చు ! **- విన్‌స్టన్ చర్చిల్**

కలలు

★ కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి. **- యానా చర్చిస్**

★ వెయ్యి కొత్త మార్గాల గురించి కలలు కనే వ్యక్తి, నిద్ర లేవగానే పాత దారినే వెతుక్కుంటాడు. **- చైనా సూక్తి**

★ నిద్రపోయి కలగన్నాను....బతుకంతా సుందరమని ! ...మేలుకొని కలగన్నాను. ... బతుకు ఓ పెద్ద బాధ్యతని. **- ఇ.ఎస్. హూపర్**

కొత్తభాష

★ కొత్తభాషను ఎవరో ఎక్కడో చోట సృష్టిస్తారనుకుంటాం ! ఎవ్వరూ అలా చెయ్యలేరు. కొన్ని తరాలు తమ జీవిత క్రమంలో భాషల్ని సృష్టిస్తాయి. **- రాహుల్ సాంకృత్యాయన్**

కష్టాలు

★ చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి. అలాగే కష్టాలలోనే సత్యాలు గోచరమవుతాయి. **- శంకరా చార్యులు**

★ ఏదో ఒక పనిలో నిరంతరం నిమగ్నమయిన వారికి కన్నీళ్లకు చోటులేదు. **- బైరన్**

★ ప్రేమించిన యువతికి ప్రాణం ఇచ్చేయడం తేలికే గాని, ఆమెతో కలిసి జీవించడం మాత్రం కష్టం. **- రోమరోలా**

★ కష్టాలు బలహీనుని వంచుతాయి. బలవంతుని పెంచుతాయి. **- జి.సి. ఫోర్బ్స్**

★ ప్రతి వ్యక్తికీ ఎప్పుడూ కొన్ని బాధలు, కష్టాలు అవసరం. ఓడ అడుగున కొంత బరువు వెయ్యనిదే, అది తిన్నగా నిలకడగా ప్రయాణం చెయ్యలేదు. **- షోపెన్ హోవర్**

కవిత్వం

★ కవిత్వం అంటే శక్తివంతమైన అనుభూతులు, ఒక్కుమ్మడిగా ఆశువుగా ప్రవహించడం అన్నమాట. **- పి.బి. షెల్లీ**

★ సంఘానికీ - తనకీ సామరస్యం కుదిరే దాకా కవి చేసే అంతర్ - బహిర్ యుద్ధారావమే కవిత్వం. **- చలం**

కర్తవ్యం

★ మనకు చాలా దగ్గరలో ఉన్న లేదా అందుబాట్లో ఉన్న కర్తవ్యాన్ని చక్కగా నిర్వహించడం వల్ల మనం బలశాలులం అవుతాం ! ఇలా క్రమంగా బలాన్ని వృద్ధి చేసుకుంటూ పోతే, సంఘానికి ఉపయోగపడతాం. **- వివేకానంద**

కట్టడం

★ పునాది అట్టడగున ఉన్న రాయే, కట్టడపు చాలా ఘనమైన రాయిగా ఉంటుంది. **- ఖలీల్ జిబ్రాన్**

కళలు

★ లలిత కళల్లో మానవుని మనోవాక్కాయ కర్మలన్నీ మిళితమై ఉన్నాయి. **- జాన్ రస్కిన్**

★ కొత్త మిత్రుల్ని సంపాదించుకోలేని వ్యక్తి జీవించే కళను పోగొట్టుకున్న వ్యక్తి అవుతాడు. **- కన్‌ఫ్యూషియస్**

★ కళకి విలువ తెచ్చేది అందం కాదు......సదాచారం **- సోమర్సెట్ మామ్**

★ అన్ని కళల్లోకీ గొప్ప కళ......అందమైన నడవడిక. **- ఎమర్సన్**

కత్తెర

★ భార్యాభర్తలు కత్తెరలోని రెండు భాగాల వంటివారు. అవి అతకబడి వ్యతిరేక దిశల్లో కదిలినా – మధ్యకొచ్చే వాట్ని కత్తిరించి పారేస్తాయి.

- సిడ్నీస్మిత్

కథలు

★ కథలు చెప్పాలి. వినాలి. అదే కోరిక మానవ నైజంలో ఇమిడిఉన్న గుణాలలో ఒకటి. కథాకథనం బహుశా ప్రపంచంలోని కళలన్నిటిలోనూ పురాతనమైనది. అంతా అధికంగా ప్రేమించేది. **- ఎమ్.ఇ. స్పియర్**

★ మంచి కథ కల్పించినట్లుగా కాక నిజంగా జరిగినట్లు ఉండాలి. చదివే వారికి కథ అనే శంక కలిగితే అది కథ కాదు. **- చలం**

★ ఒక మంచి నవల దాని కథానాయకుడిలోని నిజాన్ని ఆవిష్కరిస్తుంది. మరి చెడ్డ నవల అయితే, అది ఆ రచయితలో దాగివున్న సత్యాన్ని వెలికి తీస్తుంది. **- చెస్టర్ టన్**

కల్పన

★ భయం మన కల్పనలతో చాలా భయంకరంగా ఆడుకుంటుంది. అది అన్ని రకాల విపత్కరమైన చిత్రాలను మనసులో చిత్రించుకుంటుంది. నమ్మకం భయానికి సరైన విరుగుడు. భయం చీకటి నీడల్ని మాత్రమూ చూస్తుంది. కాని నమ్మకం చీకటి వెనకాల దాగున్న వెండి వెలుగు రేఖనూ సూర్యుడి వెనుక ఉన్న మేఘాన్నీ చూడగలుగుతుంది.

- ఓరిసన్ ఎస్. మార్డెన్

కార్యము

★ ఆలోచనలే మనిషిని సరైన దిశలోకి మళ్లించి కార్యోన్ముఖునిగా చేస్తాయి. అందుకే ప్రతివారికి ఆలోచన అంత ముఖ్యం. **- భగవద్గీత**

★ పొగడ్త చాలా అద్భుతకార్యం. ఇతరులలో ఉన్న గొప్ప నాకు కూడా అన్వయిస్తుందన్న భావనను కలిగిస్తుంది. **- రా.కృ.ప. హంస**

కుక్కలు

★ కుక్కలు మొరిగినంత మాత్రాన అందరూ దొంగలుకారు. **- ఫోకాల్డ్**

★ మంచి మిత్రుడిగా ఉండడమే, మంచి మిత్రుడిని కలిగి ఉండడానికి కావల్సిన ఏకైక గుణం **- ఎమర్సన్**

కావచ్చు!

★ జీవితం చిన్నదే కావచ్చు ! కానీ, దాని బాధ్యతల నిర్వహణలో మనిషి స్వర్గానికీ వెళ్లగలడు. నరకానికీ వెళ్లగలడు. **- కార్లయిల్**

కాలం

★ చెప్పిన వేళకు రాని వ్యక్తి కాలం విలువ తెలియని వాడు. అతడు తాను పెద్ద నీతిమంతుడిననీ, మేధావంతుడిననీ చెప్పినా నమ్మకండి !

- ఎమ్మన్స్

కీర్తి

★ మనిషి చనిపోయిన తరువాత నిలిచేది నిజమైన కీర్తి చితిమంటలు ఆరాకనే కీర్తి జ్యోతులు వెలుగుతాయి. **- విలియం హాజిలిట్**

కప్పుకొను

★ ఖూనీ కోరులో కూడా పరిశుద్ధాత్మ మరణించదు. అది అతడి పొరపాటు. దాన్ని వ్యక్తం చేయలేక అతడు అది కప్పి పుచ్చుతాడు. **- వివేకానంద**

కొత్తవారు

★ కొత్తవారి పట్ల గౌరవంతో, మర్యాదతో వ్యవహరించే వ్యక్తి విశ్వ కుటుంబానికి చెందిన సభ్యుడై వుంటాడనవచ్చు ! **- ఫ్రాన్సిస్ బేకన్**

కొలబద్ద

★ సార్థక జీవితానికి కొలబద్ద – పనులే గానీ, వయసు కాదు. **- షర్లన్**

కోపం

★ కోపిష్ఠి నోరు తెరిచి, కళ్లు మూసుకొంటాడు. **- కాటో**

★ కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు. **- తిరుక్కురళ్**

★ కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై, పశ్చాత్తాపంతో అంతం అవుతుంది. **- పైథాగరస్**

క్రమశిక్షణ

★ ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమయిన నిబంధన. **- గాంధీజీ**

★ మనిషి ఎప్పుడూ కోరకూడనివే కోరతాడు. **- సైరస్**

కృతజ్ఞత

★ కృతజ్ఞత అనేది మానవ జాతికి అంత సులభంగా వచ్చే గుణంకాదు. (నాలిక చివర్నుంచి వచ్చే 'థాంక్స్' అనే మాట కృతజ్ఞత నిజంగా భ్రమపడొద్దు) **- సోమర్సెట్ మామ్**

గణితం

★ మేం భారతీయుల ముందు మోకరిల్లుతాం! వారు మాకు గణితాన్ని నేర్పారు. గణితమే లేకపోతే, ఎలాంటి శాస్త్ర పరిశోధనా జరిగేది కాదు. **- ఐన్‌స్టయిన్**

గని

★ చదువు లేని ప్రతిభ గనుల్లోని ఖనిజం లాంటిది. **- అడ్లర్**

గాలి

★ గమ్యస్థానం లేని దిశగా లేక ఏ రేవు పట్నం లేని దిశగా పోయే ఓడకు అనుకూలంగా ఏ గాలీ వీచదు. **- మోంటెగ్నీ**

గానం

★ గాయకుడు, గానం చేసే-వాద్యం వాయించే తీగపై నొక్కులు నొక్కడం ఆపు చేసిన తరువాత కూడా చెవులలో రింగు మంటూ నిలిచిపోయే స్పందన పైనే సంగీతం యొక్క వాస్తవికత - నాణ్యత ఆధారపడి ఉంటాయి. **- ఖలీల్ జిబ్రాన్**

గ్రంథాలు

★ ఎన్ని గ్రంథాలు చదివావు అన్నది ముఖ్యంకాదు. ఎటువంటి గ్రంథాలు చదివావు అన్నదే ముఖ్యం. మంచి స్నేహితుల్ని ఎన్నుకున్నట్టే మంచి గ్రంథాలను కూడా ఎన్నుకోవాలి. **- కాల్టన్**

గులాబీ

★ గులాబీ బోధ చేయదు. పరిమళాన్ని గుబాళిస్తుంది. అలాగే అధ్యాపకుడు తన జీవిత పరిమళంతో బోధించాలి. **- గాంధీజీ**

గుణం

★ గుణ గణాల బీజాలు యువతలో నాటబడితేనే మరోతరం. ఆరోగ్యంగా ఉంటుంది. **- లామా సూక్తి**

★ మనిషి గుణాలన్నిటికీ సాహసం మొదలు, సాహసం ఇతర గుణాలకు బాధ్యత వహిస్తుంది. **- చర్చిల్**

★ మీ గౌరవ మర్యాదలు పెరగాలంటే, మంచి గుణాలున్న వారి సాంగత్యాన్ని పెంచుకోండి. చెడు సహవాసం చేయడం కంటే, ఒంటరిగా ఉండటమే మంచిది. **- వివేకానంద**

★ గుణగణాలన్నవి తయారుగా ఉండవు. అంచెలంచెలుగా వీటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది. **- ఎడ్నా లై ఆల్**

★ పగటి వెలుతురు మనం చిన్న చిన్న బెజ్జాల గుండా కూడా చూడగలం. అలాగే చిన్న చిన్న పనులే మనిషి గుణగణాలను విశదపరుస్తాయి. **- స్మైల్**

★ గుణగణాలన్నవి ఒక చెట్టులాంటివి. పేరు ప్రతిష్ఠలన్నవి నీడలాంటివి. చెట్టును గురించిన మన ఆలోచన నీడవుతుంది. కానీ నిజమైనది చెట్టు మాత్రమే ! **- లింకన్**

గెలుపు

★ గెలవగలనన్న నమ్మకం గలవాడే గెలుస్తాడు. **- జాన్ డ్రైడెన్**

గృహం

★ హృదయాలు మృగ్యమైతే గృహమే లేదు. **- బైరన్**

గొప్పదనం

★ సరళత్వం లేనిచోట గొప్పదనం లేదు. - టాల్‌స్టాయ్

★ స్వంత గొప్పదనం లేనివారు భూమిలోని దుంపల్లాటి వారు. - సైరన్

గౌరవం

★ మీరు గౌరవాన్ని కోరుకుంటే, ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్న చూపు చూడరు. - శామ్యూల్

గంట

★ ఉషోదయానికి ముందు గంటకాలం, అత్యంత చీకటితో కూడిన గంట అనాలి. - రుడాల్ఫ్

గొప్పగా

★ అమ్మాయి సిగ్గుపడటం మానేసిందంటే, అందాన్ని గొప్పగా పెంపొందించే సాధనాన్ని పోగొట్టుకున్నది అని మనం అర్థం చేసుకోవాలి. - గ్రెగోరి

★ గొప్ప త్యాగాలు చేయగలిగినప్పుడే, గొప్ప పన్లు చేయగలము. - వివేకానందుడు

★ విలాసాల మధ్య ఆనందం తరిగి పోవడమన్నదే ఈ మానవ చరిత్రకు సంబంధించిన గొప్ప బాధ. - చిన్మయానంద

★ జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది. - నెహ్రూ

★ అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి. - మెకాలే

గుర్తు

★ కష్టాల కడలిలో మునుగుతున్నప్పుడు భగవంతుడిని అంతా గుర్తు పెట్టుకుంటారు. అదే భోగభాగ్యాలతో ఉంటే మాత్రం తలవరు. నిజానికి నిత్యస్మరణ చేసేవారికి కష్టాలనేవి ఉండవని గుర్తించరు. - కబీర్

జ్ఞాపకాలు

★ గుండెల్లో బరువు దించుకున్న తర్వాత, జ్ఞాపకాలపై వాటి బరువు మోపకుంటే మంచిది. - షేక్స్పియర్

జ్ఞాని

★ చదువు అనేది జ్ఞానికి సంబంధించి రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి - విషయానికి సంబంధించిన జ్ఞానం. మరొకటి - ఆ విషయపరమైన సమాచారం ఎక్కడుందో తెలిసి ఉండడం. - జాన్‌సన్

జ్ఞానం

★ వయసు మీరిన తర్వాత మనకు అవసరమైన ఆశ్రయాన్ని ఇవ్వగలిగింది. విజ్ఞానమే ! అయితే, వయసులో ఉన్నప్పుడు మొక్క నాటితే తప్ప పెరిగి పెద్దదై వార్ధక్యంలో అది తగినంత నీడను మనకు సమకూర్చలేదు. - ఛెస్టర్ ఫీల్డ్

చరిత్ర

★ గత చరిత్రను స్మరించడం, ప్రస్తుతపు చరిత్రను మరువకుండా ఉండటానికే - అంబేద్కర్

★ చరిత్ర చదవడం కాదు......చరిత్ర సృష్టించాలి. - నెహ్రూ

★ మానవజాతి చరిత్రను నిర్ధారించేది ఆకాశంలో ఏం జరుగుతోందో దాని బట్టి. - సర్ ఆర్థర్ కేత్

★ నిజానికి చరిత్ర అంటే ఏమిటి? మార్పుల అంచనా మాత్రమే! - నెహ్రూ

చిత్తశుద్ధి

★ చిత్తశుద్ధితో దానం చేసేవాడు. ఆ డబ్బుకు పన్ను కట్టాలో లేదో ఎప్పుడూ ఆలోచించడు. - ఫ్రె.ఏంగెల్స్

★ కష్టాల్ని అరువు తెచ్చుకొనేవారు కట్టే వడ్డీ - చింత - వై ఆన్

చట్టం

★ ప్రేమ పాలించే రాజ్యం / దేశంలో చట్టాలు ఉండవు. - ***అనిబిసెంట్***

★ చట్టాలను చేయడం ప్రపంచానికి పరిపాటి. కాని ప్రపంచంలో అధిక భాగం ఆచారాలనే పాటిస్తుంది. - ***ఇబ్సన్***

★ చట్టబద్ధమైన న్యాయం కోసం కోర్టులకు ఎక్కడం పిల్లిని రక్షించుకోవడానికి పాడి ఆవును పోగొట్టుకోవడం లాంటిది. - ***చైనా సూక్తి***

★ చట్టం అప్పుడప్పుడు నిద్రిస్తుంది. కాని చావదు. - ***అరవిందయోగి***

★ చట్టం ఎలుకల బోను లాంటిది. అందులోకి ప్రవేశించడం సులభం. బైటికి రావడం కష్టం. - ***బాల్‌ఫోర్***

చిన్న చిన్నవే

★ చిన్న చిన్న నీటి బిందువులు - ఇసుక రేణువులు ఓ మహా సముద్రాన్నో, చక్కని నేలనో తయారు చేస్తాయి. అలాగే చాలా చిన్న చిన్న విషయాలే బ్రహ్మాండమైన అనంతమైన కాలాన్ని తయారు చేస్తాయి. - ***ఇ.సి. బ్రివెర్***

చిరునవ్వు

★ శోకవదనం కనిపించినపుడు చిరునవ్వుతో పలకరించండి. అదృష్ట దేవత ఆగ్రహించినపుడు చిరునవ్వుతో స్వీకరించండి. చిరునవ్వులో వెలుగు తేగల తేజో రేఖ ఉంది. - ***ఫౌలర్***

★ వ్యక్తి చిరునవ్వుని బట్టి అతడి వ్యక్తిత్వాన్ని కొంతవరకు అంచనా వేయవచ్చు - ***బోలే***

★ ప్రతిరోజు రాత్రి నిద్రించే ముందు, మీ చింతలన్నీ కట్టగట్టి, పడగ్గది ద్వారం బైట పారేయండి ! - ***విల్‌ఫర్డ్ నార్త్ ఫీల్డ్***

చర్య

★ భూమి రకాన్ని పంట తెలియచేసినట్లే మనిషి చర్య అతడి వంశాన్ని తెలియచేస్తుంది. - ***కురళ్***

★ సాధారణ మనిషికి - అసాధారణ మనిషికి మధ్య ఒక భేదం ఉంటుంది. సాధారణ మనిషి తననుండి ఇతరులు ఎంత వాంఛిస్తారో అంత మాత్రమే చేస్తాడు. అసాధారణ మనిషి మాత్రం అంతే కాకుండా అంతకు మించి కూడా చేస్తాడు. - ***హానేమన్***

★ పగసాధింపు చర్యలు ఆపితే, నిన్నటి శత్రువులు నేటి స్నేహితులు కాగలరు. - ***మహాత్మాగాంధీ***

చదువు

★ ఎంత గొప్ప చదువు అయినా, ప్రావీణ్యత అలవాటు అవ్వాలంటే, అది చెప్పే వారిపైనే ఆధారపడి ఉంటుంది. - ***మహాత్మాగాంధీ***

★ చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది. - ***సర్వేపల్లి రాధాకృష్ణన్***

చూపు

★ మనం వస్తువుల్ని అవి ఉన్నట్లుగా గాక, మనం ఉన్నట్లుగా వస్తువుల్ని చూస్తున్నాం ! - ***హెర్బ్ కోహెన్***

'చిక్కని' తత్త్వం

★ సమాజం అంటే మనుషుల మధ్య ఉండే సంబంధం. ఒకరికి ఒకరికి మధ్య ఉండే సంబంధం. ఒక కుటుంబానికి మరొక దానికి మధ్య ఉండే సంబంధం. మొత్తం మీద మానవ సంబంధమే సమాజం. నేను లోభిని, యుక్తిపరుణ్ణి, గొప్ప శక్తి - అధికారం గలవాడినయితే మిమ్మల్ని నెట్టేస్తాను. మీరుకూడా అదే చేయాలని చూస్తారు. కనుక మనం చట్టం చేస్తాం ! ఇతరులు వచ్చి మన నిబంధనల్ని ఉల్లంఘిస్తారు. వేరే నిబంధన ఏర్పాటు చేస్తారు. ఎప్పుడూ ఇది జరుగుతూ ఉంటుంది. మానవ సంబంధమైన సమాజంలో ఎప్పుడూ ఘర్షణే. సమాజానికి ఘర్షణ ప్రాతిపదిక అయింది. మానవులు తమ అభిప్రాయాల్లోను, కోర్కెల్లోను, సంస్థల్లోను, పరిశ్రమలలోను ఎంత చిక్కగా తయారైతే సమాజం అంత ఎక్కువగా చిక్కులకు లోనవుతుంది. - ***జిడ్డు కృష్ణమూర్తి***

చురకత్తి

★ మనస్సు చేతిలో శరీరం చురకత్తిలా పని చేసే విధంగా ఉండాలి. - ***గోపీచంద్***

చెమట

★ కార్మికుని ఒంటిమీద చెమట ఆరక ముందే వాని వేతనం వానికి చెల్లించు! - ***మహ్మద్ ప్రవక్త***

చెలిమి

★ మూర్ఖుడితో చెలిమి కత్తిని కౌగలించుకోవడం లాంటిది. **- బెంజమిన్**

చివర్రోజు

★ భగవంతుడికే మనిషి చివరి రోజు వచ్చేంత వరకూ, వాడిని గురించి న్యాయ నిర్ణయం చేసే ఆలోచన లేనప్పుడు మీరు మాత్రం ఇతరులను ఎందుకు నిందిస్తున్నారు ? **- డా॥ శామ్యూల్ జాన్సన్**

చివరకు

★ అవినీతికి పాల్పడే వారికి చివరికి మిగిలేది – ఆవేదనా – అవమానాలే! **- సి. సిమ్సన్**

జయం

★ తన్ను తాను జయించుకోగలవాడు, అన్నిట్నీ జయిస్తాడు. **- లామా సూక్తి**

★ జీవించడానికి అర్హులైన వారెవ్వరూ భయపడ కూడదు. భయమే అపజయ కారకం. **- ఫుల్లర్**

జాతి

★ ఒక దేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే – అది బీద దేశం గానే ఉంటుంది. వారిది బీదజాతి. **- రిచర్డ్ ఆర్కింగ్టన్**

★ ఒక దేశ ప్రజల భద్రత – ఔన్నత్యాలను పరిరక్షించే జాతీయ ఆత్మగౌరవాన్ని కోల్పోయేలా, అన్యాయ – అక్రమాలకు లొంగిపోయేలా ఉండే ఘోర విపత్తును ఏ దేశం ఆహ్వానిస్తే అది గొప్పదేశం అన్పించుకోదు. ఆ జాతి నిర్వీర్యమైన జాతి. **- గ్రోవర్ క్లీవ్‌లాండ్**

★ జాతి సుఖం కంటే జాతి గౌరవం ప్రియమైనది. అది జాతి జీవితం కంటే కూడా ప్రియమైనది. **- ఉడ్రో విల్సన్**

★ వ్యక్తులు కలిసి తెగలు ఏర్పరచవచ్చు. కాని ఒక జాతిని నిర్మించగలిగేవి సంస్థలే ! **- బెంజమిన్‌డిస్రేలీ**

★ మనుషులకున్నట్టే జాతులకూ వాటి శైశవావస్థ ఉంది. **- హెన్రీ సెయింట్ జాన్**

జీవితం

★ జీవితం సిగరెట్టు లాంటిది. చివరికి మిగిలేది బూడిదే ! **- జార్జి బెర్నార్డ్ షా**

★ మనం ఎప్పుడూ జీవించటానికి సిద్ధపడుతున్నామే తప్పించి, నిజానికి జీవించడం లేదు. **- ఎమర్సన్**

★ జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించ కూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం. **- టెరెన్స్**

★ మన వైఖరి సవరించుకోవడం ద్వారా జీవి తాన్ని మెరుగుపరుచుకోవచ్చు **- వివేకానంద**

★ చిరకాలం జీవించాలని అందరూ కోరుకుంటారు. కానీ, ముసలివారు అవుదామని ఎవరూ అనుకోరు. **- జొనాథన్ స్విఫ్ట్**

★ జీవితాన్ని సులభతరం చేసేది సంతోషమే కావచ్చు ! అయితే, ఒక జీవితకాలం సంతోషాన్ని ఏమనిషీ భరించలేడు. అది భూమ్మీద నరకం లాంటిది. **- జార్జి బెర్నార్డ్ షా**

★ జీవితం జీవించదగ్గది అని విశ్వసించండి. మీ నమ్మకం ఆ నిజాన్ని సృష్టించడంలో మీకు సహాయ పడుతుంది. **- విలియం జేమ్స్**

★ జీవితం పేకముక్కల్తో ఆడబడే బ్రిడ్జి ఆట లాంటిది, పేకముక్కలు మనకు పనికొచ్చేవీ – ఆటలో పనికిరానివీ ఉండవచ్చు ! ఆట బాగుండటం – బాగోక పోవడం దీనిపై **ఎలా ఆధారపడి ఉందో**, మనకు ఎదురయ్యే మార్చలేని మంచీ చెడూ **సంఘటనలపై జీవితం** ఆధారపడి ఉంది. **- ఎస్. రాధాకృష్ణన్**

★ 'వై విధ్యం' అనేదే **జీవితానికి** సువాసన అందించే మసాలాదినుసు **- విలియం కౌపర్**

★ పరస్పరం జీవితాల్ని సుఖమయం చేసుకో**కపోతే**, జీవించి ఏం ప్రయోజనం? **- జార్జి ఎలియట్**

★ జీవితంలో దూరాలోచన గల స్నేహితుడు మనకు లభించడాన్ని మించిన వరం మరోటి లేదు. **- యురిపిడెస్**

★ జీవితం నాకు ఆలోచన నేర్పిందిగాని, ఆలోచన నాకు జీవించడం నేర్పలేదు.
- హెర్జన్

★ జీవితం అంటే ఒకర్ని మరొకరు నమ్మించి మోసగించడం. అందర్నీ అందరూ మోసగించడం. - షేక్‌స్పియర్

★ మనం పథకాలు వేస్తూండగా మనకి సంభవించేదే జీవితం - సాండర్స్

★ మనిషి ఎలా మరణించాడన్నది కాదు......ఎలా జీవించాడన్నది ముఖ్యమైనది.
- వాల్టర్ స్కాట్

★ జీవితం ఒక లోలకం లాంటిది. అది బాధ - విసుగుల మధ్య ముందుకూ - వెనక్కూ ఊగుతూ ఉంటుంది. - రస్కిన్

★ జీవితం అంటే భయపడేవారు అప్పుడే మూడొంతులు మరణించినట్లే !
- రస్సెల్

★ జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివి తేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యశుద్ధి అవసరం.
- సి. డబ్ల్యు. వెండైల్

★ చాలామంది తత్వవేత్తల వలె మాట్లాడ లేరు. మూర్ఖుల వలె జీవిస్తారు.
- ఆంగ్ల సూక్తి

★ జీవితం మంచీ కాదు. చెడూ కాదు. నీ మనఃస్థితిని బట్టి అది మంచిగానూ - చెడుగానూ కనబడుతూ ఉంటుంది. - వివేకానంద

★ జీవితం అంతకంతకూ తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది - చేయవలసింది ఎంతో ఉంది. - నెహ్రూ

జూదం

★ జూదమూ - వాదమూ వేదనను కలిగిస్తాయి. - అవ్వైయ్యార్

జరుగు

★ ఆర్భాటాల వల్ల - సభలవల్ల సంఘసంస్కరణ జరగదు. భావ వికాసం వల్ల మాత్రమే జరుగుతుంది. - హెన్రీజార్జ్

జాగృతి

★ ఎప్పుడూ కోపంతో వెనక్కు చూడటం గానీ, లేదా భయంగా ముందుకు చూడ్డంగానీ మనం చెయ్యరాదు. జాగృతితో చుట్టుప్రక్కల పరిశీలించేవాడ్ని భయం, కోపం దరిచేరవు. - చిలీ సూక్తి

జీవితంపై మరికొన్ని....

★ జీవితం అన్నది మన ఆలోచనల పరిణామమే. - ఔరిలియస్

★ సవాళ్లు జీవితపు సౌందర్యం - రోస్‌పాల్

★ కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం - విల్లియం జేమ్స్

★ జీవితం అనే అమూల్య వస్తువును వాడండి. మనకు ఇవ్వబడిన తక్కువ సమయాన్ని అందుబాటులో ఉన్నా ఉత్తమంగా లభించినా మార్గదర్శకత్వం పొందకుండా ఉండడం తెలివి తక్కువ తనాన్ని సూచిస్తుంది.
- డబ్ల్యు. సాక్‌మన్

★ పొదుపు చేయండి ! ఆ చిన్న ఖజానా మీ భావి జీవితంలో విశ్వాస పాత్రమైన గులాం అవుతుంది. - యులిసెస్ గ్రాంట్

★ క్రమ శిక్షణ నుండే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమ శిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.
- తిరుక్కురళ్

★ జీవితంలోని మధుర క్షణాలన్నీ పోగు చేసుకు ఉంచండి ! అవే పెద్ద తనంలో పట్టుపరుపుపై మెత్తదనం ఇస్తాయి. - టార్కింగ్టన్

★ జీవితం చాలా చిన్నది. ప్రాపంచిక సుఖాలు తాత్కాలికాలు. కాని, ఇతరుల కోసం జీవించేవారు మాత్రమే జీవిస్తారు. మిగతా వారందరూ బ్రతికిన వారికంటే, మరణించిన వారే అవుతారు. - స్వామి వివేకానంద

జనాభా

★ చదవగలిగిన జనాభాను చదువు విపరీతంగా పెంచగలిగిందే తప్ప ఏది చదవదగినది ఏది తగనిది అని గుర్తించగల జనాభాని పెంచలేక పోతోంది.
- ట్రెవెలియన్

జీవించడం

★ పరస్పరం మన జీవితాన్ని సుఖమయం చేసుకోడానికి కాకపోతే, మరెందుకు మనం జీవిస్తున్నాము ? - జార్జ్ ఎలైట్

★ అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతోంది. - వాల్టేర్

★ ఖచ్చితమైన బ్రహ్మ చర్యం అనుష్ఠించడ మొక్కటే జీవితంలో అన్ని రకాల విజయాలలోనూ గల రహస్యం - వివేకానందుడు

★ మానవుడు సగం జీవితం నేర్చుకోవటంతోనూ - మిగిలిన సగం తాను నేర్చుకొన్నది తప్పు అని తెలుసుకోవడంతోనూ గడుపుతున్నాడు. - గోపీచంద్

★ జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో ! లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు. - నెపోలియన్

★ జీవితాన్ని మరీ తీవ్రంగా తీసుకోవద్దు ! ఎందుచేతనంటే దాని నుంచి నీవు ఎన్నటికీ సజీవంగా బైట పడలేవు. - ఫ్రెంచ్ సూక్తి

జరగనిది

★ ఆనందం, కార్యసాధకత్వం అనేవి ఆలోచనలపై ఆధారపడి ఉన్నందున దుఃఖాన్ని ఇచ్చే ఆలోచనల గురించి ఆలోచిస్తూ ఆనందంగా ఉండడం అనేది జరగనిది. - డా॥ పీలె

డబ్బు

★ డబ్బు కాలూ చెయ్యాలాంటిది. వాడుకో గలిగితే వాడుకోవాలి. లేదా వదులు కోవాలి. - హెన్రీఫోర్డ్

★ డబ్బు లేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు. - గోల్డ్‌స్మిత్

★ జేబులు డబ్బుతో బరువెక్కే కొద్దీ గుండె పల్చబడుతుంది. - డెన్మార్క్ సూక్తి

★ సంపదను సరిగ్గా వాడుకోవడం తెలీన ధనవంతుల్ని సంపద దుర్వినియోగ దారులుగా తయారు చేస్తుంది. - థామస్ ఫుల్లర్

★ డబ్బు - కాలం రెండూ కూడా జీవితంలో భరించరాని బరువులే ! వాటిని సద్వినియోగం చేసుకోలేనంతగా ఉన్నవాడు ఎవడైనా నిర్భాగ్యుడే వాడికి జీవితంలో సుఖం ఉండదు. - స్కాట్లండ్ సూక్తి

★ దోష రహితమైన దాన్ని నిందించడం, ప్రశంసకు అర్హత లేనిదాన్ని పొగడ్డం...మనిషి డబ్బుకోసం ఏం చెయ్యడానికైనా వెనుకాడడు. - పంచతంత్ర

★ డబ్బు - సమయం..... ఈ రెండింటిలో ఒకే ఒక సమానమైన గుణం ఉంది. తమవద్ద ఉన్న సమయాన్ని ఎలా గడపాలో మనలోని కొంతమందికి తెలియదు. కొందరికేమో తమవద్ద ఉన్న డబ్బులోంచి ఎలా ఖర్చుచేయాలో తెలీదు. మరి కొంతమందికి ఈ రెండిట్లో దేన్ని ఎలా ఖర్చుచేయాలో తెలీదు. - డేవిడ్‌సన్

★ చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి. - జోసఫ్ బిల్లింగ్స్

★ డబ్బు చేతికి రాకముందే, దాన్ని ఖర్చు చేయొద్దు. - థామస్ జెఫర్సన్

★ చదువుని మించిన ధనం అన్నది లేనే లేదు. అది మంచి రోజులలో ఆభరణంగా ఉంటూ, చెడు రోజులలో ఆశ్రయాన్ని కల్పిస్తుంది. - అరిస్టాటిల్

తల్లి

★ ఒక మంచి తల్లి, వంద మంది ఉపాధ్యాయులతో సమానం. - రా.కృ.ప. హంస

తయారు

★ మనం భవిష్యత్ కోసం తయారుగా ఉండడం కంటే, ముందుగానే అది రావడం జరుగుతుంది. ఇదే దానితో వచ్చే పెద్ద చిక్కు - ఆర్నాల్డ్ గ్లాస్గో

సాహిత్యం

* తాము చదవని పుస్తకాన్ని తాము చదివినట్లు ప్రజలు నటించడం మొదలు పెడితే, ఆ పుస్తకం గొప్పదే ! - **జర్మన్ సూక్తి**
* ఏ రచయితా ప్రపంచాన్ని చిత్రీకరించలేడు. ప్రతి రచయిత మీద ఒక్కో ప్రభావం ఉంటుంది. - **కోనార్డ్**
* మధురాతి మధురమైన కవిత్వం, అతి విషాదకర భావాలను వెలిబుచ్చుతుంది. - **పి.బి. షెల్లీ**
* ఎలా చదవాలో తెలియాలేగానీ ప్రతి మనిషీ ఓ గ్రంథమే ! - **విలియం బాలింగ్**
* మనిషి ఎందుకూ పనికిరాకుండా పోతేనే, రచయిత అవుతాడు. - **సోమర్‌సెట్ మామ్**
* ఉత్తమ సాహిత్యం మహా మేధావి రక్తంతో సృజించబడుతుంది. - **మిల్టన్**
* పాఠకుల యొక్క తక్కువ సమయం తీసుకొని ఎక్కువ విజ్ఞానం అందించే రచయిత ప్రతిభావంతుడు. - **సి.సి. కోల్టన్**
* మనసులో ఉన్నట్టి కొయ్యవంటి గట్టి పదార్థాన్ని ఛేదించగల గొడ్డలిలా సాహిత్యం ఉపయోగపడాలి. - **కాఫ్కా**

తక్కువ

* పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియజేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది. - **లాంగ్ ఫెలో**

తప్పు

* నేను పెద్ద తప్పులు చాలా చేశాను. బహుశా ముందు కూడా మరీ ఎక్కువ తప్పులు చేయవచ్చును. కాని ప్రతిసారీ వాటి నుండి నేను ఏదో ఒక పాఠాన్ని మాత్రం తప్పక నేర్చుకుంటాను. - **జేమ్స్ జె. హిల్**
* బ్రహ్మాండమైన తప్పులు ఎన్నో చేసిన తరువాత గాని ఎప్పుడూ, ఎవరూ గొప్పవారు కాలేరు. - **మోలియర్**

తప్పనిసరి

* శాంతి క్రాంతిని అసంభవంగా మార్చేవారు, అశాంతియుత క్రాంతిని తప్పని సరి చేస్తారు. - **కెన్నడీ**

తరిగేది

* విలాసాల మధ్య ఆనందం తరిగిపోవడం అన్నదే. ఈ మానవ చరిత్రకు సంబంధించిన గొప్ప బాధ. - **చిన్మయానంద**

తరగనిది

* ఇతరులతో పంచుకున్నా తరగనిదీ – పైగా పెరిగేదీ......ప్రేమ ఒక్కటే! - **ఎ.హాక్**

తాగకు

* చూడకుండా ఏదీ తాగద్దు. చదవనిదే దేనిమీదా సంతకం పెట్టొద్దు - **స్పెయిన్**

తామరాకు

* మనిషి అన్నవాడు ఈ భూప్రపంచంలో తామరాకులాగ జీవించాలి. తామర నీటిలో పెరుగుతున్నప్పటికీ, దానికితడి అంటదు. అలాగే ..... మనిషి తన హృదయాన్ని దేవుడికీ, చేతుల్ని పనికీ అర్పించి ఈ భూ ప్రపంచం మీద జీవించాలి. - **వివేకానంద**

తారకలు

* అజ్ఞానంతో కూడిన మనసు చంద్రుడు – తారకలు లేని రాత్రి లాంటిది. - **కన్‌ఫ్యూషియస్**

తిరస్కరణ

* పరిపూర్ణతను సాధించిన వ్యక్తి మనసు అన్నిటినీ ప్రతిఫలిస్తుందే కాని దేన్నీ తిరస్కరించదు. అది అన్నిటినీ అద్దంలా స్వీకరించగలదు కాని దేన్నీ తనతో ఉంచుకోదు. - **స్వామి చిన్మయానంద**

తిరిగి

* వాడిన మాట, విసిరిన రాయి తిరిగి రావు. - **ఒ. సెన్నెల్**

తీర్చిదిద్దుట

★ నాయకుడిగా తీర్చిదిద్దగల గుణాలు కొన్ని ప్రత్యేకంగా ఉంటాయి. అటువంటివి కొని : అచంచలమైన ధైర్యం, ఆత్మ నిగ్రహం, న్యాయ విచక్షణ గుణం, నిర్ణయాల నిష్కర్షత, నిర్దిష్ట ప్రణాళికలు, సానుభూతితో పాటు అర్థం చేసుకొనే గుణం, వివరణలపై మంచి పట్టు, సహకారం, బాధ్యతల్ని స్వీకరించేందుకు ఇష్టపడటం - ***నెపోలియన్ హిల్***

తీర్పు

★ ఉత్తమ విజ్ఞానం వివేకం కాజాలదు. అది తెల్సుకోవడం అవుతుంది. వివేకం అన్నది తీర్పు అవుతుంది.. - ***లార్డ్ లిట్టే కాల్డర్***

తెలియుట

★ నీకు చదవడం తెలియాలే గాని, ప్రతి మానవుడూ ఓ పుస్తకమే ! - ***ఛానింగ్***

★ తెలిసిన మూర్ఖుడు తెలియని చవట కన్నా పెద్ద చవట - ***మొలియర్***

తెలివితేటలు

★ మీ వద్ద మంచి తెలివితేటలుంటే పరిశ్రమ దానిని అభివృద్ధి పరుస్తుంది. మీ వద్ద సాధారణ సామర్థ్యం ఉంటే అది ఇతర లోపాలను సర్దేయ గలదు. - ***సర్ జోషువా రెనాల్డ్స్***

★ తెలివి తేటలన్నవి అధికార వినియోగానికి ముఖ్యమైనవి కానేకావు. - ***హెన్రీకిసింజర్***

★ తమకు తెలీనిదానిని తెలుసనే విధంగా వ్యవహరించేవారు తమకు తెలిసిన విషయాల్ని గురించి కూడా తెలీనివారుగా పరిగణించబడతారు. - ***తిరువళ్లువార్***

తెగనిది

★ అలవాటు అనేది గొలుసు లాంటిది. దాన్ని మనం తెంచలేం. - ***హోరేస్ మాన్స్***

త్వరితం

★ త్వరగా పడుకోవడం – త్వరగా లేవడం అన్నవి మనిషిని ఆరోగ్యవంతుడ్ని చేస్తాయి. - ***బెంజమిన్ ఫ్రాంక్లిన్***

తొందర

★ అస్పృశ్యత ఒక పాపం ! నికృష్టమైన నేరం. ఈ పామును తొందరగా చంపకుంటే, అది హిందూ మతాన్నే మింగేస్తుంది. - ***గాంధీజీ***

తెలుపు

★ ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దానిమీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం ! - ***బెంజమిన్ ఫ్రాంక్లిన్***

తృప్తి

★ ఉన్నదానితో తృప్తి పడటం సరైనది కావచ్చుగాని, ఉన్న విధంతో తృప్తిపడటం సరైనది కాదు. - ***హంగేరీ సూక్తి***

తెల్సుకోవడం

★ పొగిడేవారు లేనప్పుడు - కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెల్సుకోగలం ! - ***శామ్యూల్ జాన్సన్***

దేవుడు

★ దేవుడు ఒక పదం. ఒక సిద్ధాంతం. చైతన్య నిర్మాణం. మానవ మనః సృష్టి - ***దేశాలి***

★ నాలోని లోటుపాట్లకు భగవంతుడికి ధన్యవాదములు. వాటి ద్వారానే నన్ను, నా పనినీ నా దేవుడినీ తెలుసుకోగలను. - ***హెలెన్ కెల్లర్***

★ మనిషిని అంచనా వేస్తున్నప్పుడు, దేవుడు మెదడును కాకుండా హృదయాన్ని కొలుస్తాడు. - ***సంస్కృత సూక్తి***

★ ప్రయత్నించని మనిషికి దేవుడు సహాయం చేయడు. - ***సా ఫాక్లీస్***

★ కడుపు కాలేవాడు దేవుడిని పూజించలేడు. - ***డబ్ల్యు విల్సన్***

దేశం

★ తన గౌరవ మర్యాదల రక్షణకోసం సంతోషంగా తన సర్వస్వమూ పణంగా ఒడ్డని దేశం నిరర్థకం. - ***షిల్లర్***

★ విధి నిర్వహణను మించిన దేశసేవ లేదు. - ***గాంధీ***

దహించేవి

★ నిప్పు దేన్నయినా కాలుస్తుంది. కాని, భార్యతో ఎడబాటు; జనులవల్ల కలిగిన అపవాదు; తీర్చకుండా మిగిలిన అప్పు; చెడ్డవాని వద్ద కొలువు; దారిద్ర్యంలో ఉన్నప్పుడు తనకు ఇష్టులయిన వారు రావడం అనే ఈ ఐదూ నిప్పు లేకుండానే దేహాన్నీ హృదయాన్నీ కూడా దహించేస్తాయి.

- సంస్కృత సూక్తి

దుఃఖం

★ దుఃఖంలో ఉన్నప్పుడు మనం ఆనందంగా ఉన్న క్షణాలను గుర్తుకు చేసుకోవడాన్ని మించినట్టి దుఃఖం మరొకటి లేదు. **- డాంటే**

దొంగతనం

★ దొంగిలించకు. దొంగిలిస్తే ఇతర వ్యాపారుల్తో పోటీ పడలేవు. మోసం చెయ్. **- ఎంబ్రోస్ బైర్స్**

దాటు

★ ఒక పెద్ద అడుగు వేయవలసిందిగా సూచించబడినపుడు, ఆ అడుగు వేయడానికి భయపడకండి. ఒక పెద్ద దూరాన్ని చిన్నగా రెండుసార్లు గెంతి దాటలేరు. **- గాంధీజీ**

దొరుకుట

★ అదృష్టం కోసం కాచుకు కూర్చునే వ్యక్తి రాత్రి భోజనం తనకు ఎక్కడ దొరుకుతుందనేది ఖచ్చితంగా చెప్పలేడు. **- ఫ్రాంక్లిన్**

దూరం

★ దూరంగా ఉన్నదాని గురించి ఆలోచించకుండా ఉంటే, అతడు దుఃఖానికి చేరువలో ఉంటాడు. **- కన్‌ఫ్యూషియన్**

దయ

★ గొప్పగా ఉండడం గొప్పదే......కాని......ఎవరైనా సరే దయ కలిగి ఉండడం ఇంకా గొప్పది. **- విల్ రోజర్స్**

★ అసలైన మంచిదేది ? అనే ప్రశ్నకు రకరకాల జవాబులు ఇవ్వవచ్చు ! కానీ ప్రతి హృదంతరాళంలో దాగి ఉండే ఆ 'దయ' అనేది సరైన జవాబు.

- జాన్ బొయిలే

దోషరహితం

★ మనం విధానాన్ని తీర్చిదిద్దుకుందాం ! ముగింపు తన జాగ్రత్తల్ని తాను తీసుకోగలదు. మన జీవితాలు మంచిగా పవిత్రంగా ఉన్నప్పుడే ప్రపంచం మంచిగా పవిత్రంగా ఉండగలుగుతుంది. కనుక మనల్ని మనం పరిశుభ్రంగా ఉంచుకుందాం ! మనల్ని మనం దోషరహితంగా చేసుకుందాం !

- వివేకానంద

దానినే

★ అవసరమైన విషయాన్ని చెప్పడం అవసరం. అయితే దాన్ని మాత్రమే చెప్పడం అనేది నిజమైన వాగ్ధాటి అవుతుంది. **- లారోషి ఫోకాల్డ్**

దప్పిక

★ చాలా దప్పికతో ఉన్న వాడికి, తిండి తినడానికి ఇవ్వడం వ్యర్థం.

- నైజీరియా సూక్తి

దూరదృష్టి

★ దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్ప పనులు చేపట్టలేడు. **- ఉడ్రోవిల్సన్**

దుర్మార్గుడు

★ మీరు నిజాయితీ పరులుగా ఉండండి. ఈ ప్రపంచంలోని జనాభా నుండి ఒక దుర్మార్గుడి సంఖ్య తప్పక తగ్గిందన్న భావన మీకు కలుగుతుంది.

- థామస్ కార్లయిల్

★ మీ ఆలోచనలు సదాచార మార్గం నుండి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.

- తిరుక్కురళ్

ద్విగుణీకృతం

★ వెన్నెలలోనే ప్రేయసి అందం తెలుస్తుంది. ఆలేవెలుగులో సగం అందం మాత్రమే చూడగలం ! మిగతా సగం అందాన్ని మనసుతో చూస్తాం ! అందుకనే పగటి వెలుగులో కన్నా, రాత్రి వెన్నెల్లో ముఖ సౌందర్యం ద్విగుణీకృతమవుతుంది. **- జోసెఫ్ బెల్**

ద్వేషం

★ ద్వేషాన్ని దూరం చేయగలిగేది ప్రేమ ఒక్కటే. ద్వేషం కాదు. - ***బుద్ధుడు***

★ మనుషులు పరస్పరం ద్వేషించుకోడానికి తగినంత మతం అనేది ఉంది. కాని ప్రేమించడానికి చాలినంతగా లేదు. - ***జొనాథన్ స్విఫ్ట్***

దోహదం

★ సర్వమానవ శ్రేయస్సుకి దోహదం చేసేది నిజమైన సంస్కృతి. - ***మోలియర్***

★ ఇతరుల్ని సంతోష పరచడమే, సంతోషానికి దోహదం చేయగల ఏకైక మార్గం. - ***ఆర్.జి. ఇంగర్‌సాల్***

దౌర్భాగ్యం

★ దౌర్భాగ్యం ఎవరి పాపం కాదు. వారి శాపం. దరిద్రుల బాధలు చూసి ఎవరి హృదయం ద్రవిస్తుందో, వారి నికృష్టమైన జీవితానికి ఎవరు గుండెల్లో కుమిలి పోతారో వారినే నేను మహాత్ముడంటాను. - ***వివేకానంద***

ధైర్యం

★ నిలబడి గడగడా మాట్లాడేందుకే కాదు..... కూర్చొని వినేందుకు కూడా ధైర్యం కావాలి. - ***క్వింటిన్***

★ ధైర్యం భయాన్ని ప్రతిఘటించి, భయం మీద ఆధిపత్యాన్ని సంపాదిస్తుందే తప్ప భయాన్ని దూరం చేయలేదు. - ***మార్క్‌ట్వయిన్***

★ ధైర్యం, కాలం, ప్రకృతి ఈ మూడూ ఉత్తమమైన గొప్ప వైద్యులు. - ***హెచ్.జి. బోస్***

★ ధైర్యం అన్నదే అసలయిన సంపద. ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం. - ***జేమ్స్ చెర్రీ***

★ ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం.......ఈ మూడిటితోనే చాలామంది సామాన్యులు, నాయకులైనారు. - ***గాంధీజి***

ధర్మం

★ మంచి జీవితం అనే సిద్ధాంతాన్ని అనుకరించాలే గాని, చెడు జీవితాన్ని కాదు. ధర్మ పరాయణ సంపన్నులు ఈ జన్మలోనూ - రాబోయే జన్మలోనూ సుఖంలో ఉండగలరు. - ***గౌతమ బుద్ధుడు***

ధనం

★ ధనవంతులు యుద్ధానికి దిగితే, అసువులు బాసేది పేదలే ! - ***జీన్‌పాల్ సార్త్రే***

★ మంచివాడెవడూ అకస్మాత్తుగా ధనవంతుడు కాలేదు. - ***సైరస్***

ధ్యానం

★ ధ్యానం, మననం కలయికే ఏకాంతం - ***జెస్సీ సియాంగ్***

ధీరుడు

★ ఎవడు మహాబలశాలి అయినప్పటికీ, కోమల హృదయం కలిగి ఉంటాడో - అతడే నిజమయిన మానవుడు. ధీరుడు. - ***వివేకానంద***

నవ్వు

★ గతంలో ఏదైనా వింత చూసినపుడు నవ్వేవాడిని. ఇప్పుడు నవ్వు పుట్టించేది ఏదీ లేదు. - ***మీర్జా గాలిబ్***

★ ఒక వ్యక్తి రోజులో ఒక్కసారైనా నవ్వకుంటే, అతడు ఆత్మహత్య చేసుకోవడం మంచిది. - లిండర్

నాణ్యత

★ నాణ్యత సిఫారసును కోరదు. అది కేవలం పరిచయాన్ని మాత్రమే కోరుతుంది. - ***బెంజిమిన్ మేస్***

నా దేశం

★ నేను మాట్లాడుతున్నప్పుడు నాదేశం మాట్లాడుతున్నదనే భావం ధ్వనించేలా మాట్లాడాలి. - ***స్వామి రామతీర్థ***

నాశనం

★ విశ్వాసం సడలి. గౌరవం నాశనమైతే, మనిషీ పోయినట్లే !

- జాన్‌గ్రీన్‌లీఫ్

నాగరికత

★ అనవసరమయిన అవసరాలను అంతం లేకుండా పెంచుకుంటూ పోవడమే నాగరికత.

- మార్క్‌ట్వయిన్

నిర్లక్ష్యం

★ అజ్ఞానం కన్నా నిర్లక్ష్యమే ఎక్కువ కీడు చేస్తుంది. - గేథె

★ కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా, కొండంత సమస్యకు దారి తీయవచ్చు !

- ఫ్రాంక్లిన్

★ సాధించాలీ అనుకున్న విషయం పట్ల నిర్లక్ష్యమే అతి పెద్ద నేరం.

- పాల్

నిరాశ

★ ఆశావాదికి అన్ని వాకిళ్లకు పిడులు, మడత బందులు ఉంటాయి. అదే నిరాశా వాదికి అన్ని వాకిళ్లకు గడియలు - తాళాలు ఉంటాయి.

- ఓ. సెన్నెల్

★ నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మ జ్ఞానంలోను - మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది. - గాంధీ

నిజం

★ పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది. నిజం చెప్పడం అంటే.......శత్రువులను తెచ్చుకున్నట్టే ! - జార్జి హెర్బర్ట్

★ నిజం అన్నది తెలిసి వస్తున్నంత వరకు దానిని ఎవరు కనుగొన్నారన్నది గొప్ప విషయం కాదు. సత్యాన్ని అన్వేషించేందుకు బయలుదేరే వారికంటే ఎంతో ముందుకాలం నుండి సత్యం ఉంటూనే వస్తోంది.

- మెల్విన్ జోన్స్

నిర్మించు

★ ప్రేమతో నిర్మించబడే దేవాలయం కొరకు దేవుడు ఎదురు చూస్తున్నప్పుడు, మనిషి రాళ్లను తీసుకురావడం విచిత్రంగా లేదూ ! మనసే కదా దేవుని మందిరం. ఆ మాత్రం తెలీదూ ? - ఠాగూర్

నమ్మకం

★ 18 సం॥ల వయస్సులో మన నమ్మకాలు కొండల లాంటివి. వాటిని మనం చూస్తాం. అదే 45 సం॥ల వయస్సులో ఆ దృఢ విశ్వాసం మనం దాక్కొనేందుకు గుహలవుతాయి. - ఫిట్జ్‌రాల్డ్

★ ప్రతి మనిషీ తాను జీర్ణం చేసుకోలేనన్ని నమ్మకాలు మింగవలసి ఉంటుంది.

- ఎల్లిస్

★ కొత్త స్నేహితుడినీ - పాత శత్రువునీ నమ్మొద్దు. - కెల్లీ

నింద

★ ఎవరిని ప్రశంసిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం ! - విలియం ఆస్లర్

నిస్సహాయత

★ దారిద్ర్యానికి మించిన నిస్సహాయత ఇంకోటి లేదు. - యూరిపిడెస్

నీతి

★ ప్రపంచపు నైతిక స్పృహను సమీకరించుకోగలిగితే, గొప్ప సైన్యానికి మించిన శక్తి మనకి లభిస్తుంది. - ఉడ్రో విల్సన్

నిషేధం

★ విప్లవాన్ని నిషేధించబోవడం అంటే....భేరిని జోకొట్టడం లాంటిదే !

- శ్రీ శ్రీ

★ సరికానప్పుడు అంతా సరిగ్గా ఉందన్న పిచ్చి భావనను నిభాయించుకుంటూ ఉండడాన్నే ఆశావాదం అంటారు. - వోల్టేర్

నీడ

★ సూర్యుడి వైపు ముఖం ఉంచండి ! అప్పుడు మీరు నీడలను చూడలేరు.

- హెలెన్ కెల్లర్

నీ - నా

★ నేను చెప్పవలసింది ఏదో ఉంటే తప్ప నా పెదవులను విప్పను. నాకు ఏదైనా గౌరవం ఉందంటే అందువల్లనే. - జి.బి.షా

★ నీ భయాలను నీలోనే ఉంచుకో ! అయితే......నీ సాహసాన్ని మాత్రం ఇతరులతో పంచుకో ! - *స్టీవెన్ సన్*

★ నన్ను కాలం తప్ప మరేదైనా అడుగు. అదొక్కటే నాచేతుల్లో లేదు. - *నెపోలియన్*

నగదు

★ పని చేయడానికి ఈ రోజు మాత్రమే మన వద్ద ఉన్నదన్న విధంగా పనిచేయడం మంచి సమయ నిర్వహణకు చాలా అవసరం. గతం గతించి పోయింది. భవిష్యత్తు ఇంకా జన్మించలేదు. వర్తమానంపై మనస్సు లగ్నం చేయండి. ఈ రోజు అన్నది చేతిలో ఉన్న నగదు. దాన్ని ఇప్పుడే వాడండి! - *ఎ.జి. గార్డెనర్*

★ సమంసజం కాని విషయాలలో ప్రజలు నమ్మకం కలిగి ఉన్నంతవరకూ వారు అక్రమాలు చేస్తూ ఉంటారు. - *వోల్టేర్*

నెమ్మది

★ ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు. - *సోక్రటీస్*

నేరం

★ నేరస్తులు నేరాలు మాత్రమేకాదు. తప్పులు కూడా చేస్తారు. అవీ వాళ్ళు తప్పించుకోడానికి ఎంత ప్రయత్నించినా వీలుపడనంతగా....... - *గ్రీకు సూక్తి*

★ నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతడ్ని పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం. - *ఎమ్.ఎన్.రాయ్*

★ కొండల్ని కూడా నమ్మకం సహాయంతో మనిషి కదిలించగలడు.

★ నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం. - *ఠాగూరు*

నేర్పాలి

★ పేదవాడికి చేపను పట్టి ఇవ్వకూడదు. చేపను పట్టుకోవడం నేర్పాలి. - *చైనా సూక్తి*

నొప్పించు

★ నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది. - *తిరుక్కురళ్*

న్యాయం

★ న్యాయవర్తనుడే మానసిక శాంతిని కలిగి ఉంటాడు. - *ఎపిక్యురస్*

★ న్యాయ స్థానాల్లో ఫలితం అనిశ్చితమైనది. వ్యయం మాత్రం తప్పనిది. - *ఎస్. బాట్లర్*

★ నైతికంగా సరైనది, రాజకీయంగా సరైంది కాబోదు. - *ఓ. సెన్నెల్*

★ ఆకాశంలోని నక్షత్రాలను చేరకపోవడంలో ఎలాంటి అవమానం లేదు. కానీ చేరడానికి నక్షత్రాలు లేకపోవడమే అవమానకరమైన విషయం - *బెంజమిన్ మేస్*

నౌక

★ చిన్న బెజ్జం పెద్ద నౌకనే ముంచగలదు. - *థామస్ ఫుల్లర్*

పని

★ మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే ! - *హెన్రీఫోర్డ్*

★ పనిలేని వ్యక్తి తప్పకుండా దిగులు చెందుతాడు. కనుక క్షణం తీరిక లేని పనిలో మునిగిపోవడం అలవాటు కాకపోతే, ఆ వ్యక్తి నిరాశ అనే సుడిగుండంలో పడిపోతాడు. - *జి.బి.షా*

★ నీవు చేయగల పనిని గురించీ – నీవు చేయలేని పనులను గురించీ పదే పదే చెపొద్దు. అవి ఇతరుల వల్ల కాలేదని కోప్పడొద్దు. - *థామస్ ఫుల్లర్*

★ సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తర్వాతి తరంవారే ప్రతిభను గౌరవించేది. - *కోల్టన్*

పయనం

★ ఈ ప్రపంచంలో మనం ఎక్కడ ఉన్నామన్నది ప్రధానం కాదు.........మనం ఏ వైపుగా పయనిస్తున్నాం అన్నది. **- హోల్**

పంపకం

★ మీ సమయాన్ని మనుషులకూ – పుస్తకాలకూ మధ్య సమంగా పంచుకోండి. **- సర్ విలియం ఆస్లర్**

ప్రశంస

★ ప్రశంస అనేది పన్నీరు లాంటిది. దాన్ని వాసన చూసి వదిలేయాల్సిందే కాని తాగుతూ కూర్చోరాదు. **- జాన్ బిల్లింగ్స్**

ప్రభుత్వం

★ ఉత్తమ ప్రభుత్వం – స్వపరిపాలనను బోధించగల్గాలి. **- గోథె**

ప్రగతి

★ ప్రగతి వేరు. మార్పువేరు. మార్పు శాస్త్రీయం. ప్రగతి నైతికం. మార్పు నిస్సందేహం. ప్రగతి సందేహా స్పదం **- బెట్రాండ్ రస్సెల్**

ప్రార్థన

★ మాటలతో కూడిన హృదయం లేని ప్రార్థన కంటే, మాటలు లేకుండా హృదయంతో చేసే ప్రార్థనే గొప్పది. **- గాంధీజీ**

★ ప్రార్థించే చేతుల కంటే సహాయం చేసే చేతులే పవిత్రమైనవి. **- ఆర్.జి. ఇంగర్‌పాల్**

★ ప్రార్థన భగవంతుని చూసేందుకు పనికొచ్చే కన్నులాంటిది. **- గ్రీన్‌ఫెర్**

★ నీ స్నేహితుడి సంపదకై ప్రార్థించకు. అలా జరిగితే నీవు అతడిని కోల్పోతావు. **- అరబిక్ సూక్తి**

★ ఒక చేత్తో మీ కర్తవ్యాన్ని పాటిస్తూ, మరో చేత్తో భగవంతుడిని ప్రార్థించండి మీ కర్తవ్యం ముగిసిన తర్వాత రెండు చేతులు ఎత్తి భగవంతుడిని ప్రార్థించండి! **- రామకృష్ణ పరమహంస**

★ ప్రార్థన చేసేవారు మనసులోని కోరికను బయటపెట్ట కూడదు. భగవంతుని సన్నిధిలో నీ కోర్కెలను బయట పెట్టడం ప్రార్థన కాదు. **- సాథే**

పత్రికా స్వేచ్ఛ

★ చెప్పడానికీ లేదా అచ్చువేయడానికీ మనవద్ద ఏదీ చెప్పుకోదగ్గది లేకపోయినా, వాక్ స్వాతంత్ర్యాన్ని – పత్రికా స్వేచ్ఛని మనం కోరుతుంటాం ! **- ఖలీల్ జిబ్రాన్**

పఠనం

★ పుస్తక పఠనం ఆలోచనలకు తగ్గట్లుగా, ఆలోచనలు పుస్తక పఠనానికి తగ్గట్లుగా ఉండాలి. – ఎమ్మెర్సన్

పశ్చాత్తాపం

★ తొందరగా పెళ్లి చేసుకుంటే తీరిగ్గా పశ్చాత్తాప పడకతప్పదు. **- విలియం కాంగ్రీవ్**

ప్రయత్నం

★ ప్రయత్న శీలునికే పనులు నెరవేరతాయి తప్ప, ఊరకే పగటి కలలు కనేవాడికి కాదు. సింహం అయినా సరే... నోరు తెరుచుకు కూర్చుంటే, జంతువులు వాటంతట అవే వచ్చి నోట్లో దూరవు. **- హితోపదేశం**

పిల్లలు

★ పిల్లల్ని ఫ్లవర్ వాజ్‌లు అనుకోవద్దు ! జాగ్రత్తగా ముట్టించవలసిన దీపాలు. **- రెబెలె**

★ పిల్లల్ని కష్టపెడుతున్నంత కాలం, ప్రపంచంలో ప్రేమ అనేదే ఉండడం కష్టం. **- ఇసడోరా డంకన్**

★ ప్రతిరోజూ కొన్ని క్షణాలు పిల్లలతో గడపడం అనేదే తండ్రి తన పిల్లలకు ఇవ్వగలిగిన అతి ఉత్తమమైన వారసత్వం అవుతుంది. **- ఒ.ఎ. బట్టిస్టా**

★ మీ బిడ్డను కొట్టడానికి ముందు బిడ్డ చేసిన తప్పుకు మీరు కారణం కాదన్న విషయాన్ని నిర్ధారించుకోండి! **- ఒమల్లె ఆస్టిన్**

★ పిల్లల భవిష్యత్తు కోసం స్త్రీ తన భర్తను ప్రేమిస్తుంది. భార్యకోసం పురుషుడు తన పిల్లల్ని ప్రేమిస్తాడు. **- షిర్లే**

పుష్పం

★ పుష్పానికి పరిమళం ఎలాంటిదో, మనిషికి విశిష్టమైన శీలం అలాంటిది.
- ఛార్లెస్ ఎం. ఫ్రానజ్

ప్రభుత్వం

★ చట్టం లేకుండా ప్రభుత్వం ఉండగలదు. కాని ప్రభుత్వమన్నది లేకుండా చట్టం ఉండలేదు. **- బెర్ట్రాండ్ రస్సెల్**

★ మనం ఎంత నిజాయితీ పరులం అయి ఉంటే, ప్రభుత్వ పరిపాలన అంత చక్కగా సాగుతుంది. **- జఫర్సన్**

పుస్తకాలు

★ పుస్తకాలు అనే దీపాల వెలుగులోనే, మనో మాలిన్యం అనే చీకటి తొలగుతుంది. **- అంబేద్కర్**

★ అనంతమైన కాల సముద్రం ఒడ్డున నిర్మించిన లైట్ హౌసులతో పుస్తకాలను పోల్చవచ్చు ! **- ఇ.డి. విపిల్**

★ హడావుడిగా పుస్తకం మొత్తం చదవడం కంటే, జీర్ణించుకుంటూ ఒక్కొక్క పేజీ చదవడం మేలు. **- ఎకాలే**

★ చెడు పుస్తకానికి మించిన చెడు దోపిడీ దారుడు ఇంకొకడు లేడు.
- ఇటాలియన్ సూక్తి

ప్రేమ

★ నిజమైన ప్రేమకు ఈ సమాజంలో సమాధే మిగుల్తుంది. **- షేక్స్పియర్**

★ తనకంటే తక్కువ రకం అనుకుందా – ఆ మగవాడిని ఏ స్త్రీ ప్రేమించదు. ఆరాధన, ఉత్సాహం లేకుండానే ప్రేమిస్తే, అది స్నేహమే గాని ప్రేమ కాదు. **- డుటే నాంట్**

★ ప్రేమ బాధలను సహిస్తుందే కాని, ఎన్నడూ ప్రతీకారాన్ని తలపెట్టదు.
- గాంధీ

★ నిన్నెవరూ ప్రేమించకుండా ఉన్నట్లయితే, అది తప్పకుండా నీ తప్పే అని తెలుసుకో ! **- డాడ్రిడ్జ్**

పేదరికం

★ పేదవాడి వద్దకు డబ్బు కుంటుతూ వస్తుంది. **- సెనేకా**

★ దారిద్ర్య రక్కసి పాదాల క్రింద అణగారిపోయిన వారి యొక్క నైపుణ్యం, అంత సులభంగా ప్రజ్వరిల్లదు. **- జువెనిల్**

★ అత్యధిక శాతం జనాభా నిరుపేదలు – దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖ శాంతులు పరిఢ విల్లవు.
- ఆడమ్ స్మిత్

★ అత్యంత నిరుపేదలైన వారే చరిత్రలో అతిగొప్ప వారయ్యారు.
- ఎమర్సన్

★ దారిద్ర్యాన్ని మించిన నిస్సహాయత ఇంకోటి లేదు. **- యులిపిడెస్**

★ చాలామంది పేదవారికి ప్రతిరోజూ దురదృష్టకరమైందే !
- బేబిలోనియన్ తాల్మడ్

★ జేబు బరువు తగ్గితే, హృదయభారం పెరుగుతుంది. **- బెంజమిన్ ఫ్రాంక్లిన్**

పొరపాటు

★ పొరపాటు పని చేయలేని వాడు – తన జీవితంలో ఏ పనీ చేయలేడు.
- అబ్రహాం లింకన్

★ పొరపాటుగా తెరిచే వస్తువుల్లో మనిషి చాలా తరచుగా తన నోరును తెరుస్తుంటాడు. **- చర్చిల్**

ప్రశంస

★ ప్రశంసిస్తున్నప్పుడు హృదయపూర్వకంగా – ధారాళంగా ప్రశంసించండి. అంతేగాని, ఎవర్నీ ఎప్పుడూ ఊరకే అలా పొగడకండి ! **- ఛార్డాన్**

పోరాటం

★ రెండు వర్గాల మధ్యపోరాటం జయాపజయాలకు దారి తీస్తుంది. ఒకే వర్గం మధ్య పోరాటం, ఆ వర్గ నాశనానికి దారి తీస్తుంది.
- బి.ఆర్ అంబేద్కర్

ప్రతిఫలం

★ ప్రేమలేని చోట ప్రేమ నాటండి. ప్రతిఫలంగా ప్రేమను పొందండి.
- జాన్ ఆఫ్ దిక్రాస్

ప్రేమలేఖ

★ ఏమి రాయబోతున్నావో తెలియకుండా మొదలు పెట్టి ఏమిరాశావో తెలీకుండా ముగించినదే మంచి ప్రేమలేఖ - *రూసో*

ప్రేమించడం

★ మీరు సృష్టి కర్తను ప్రేమిస్తున్నారా ఏం ? తోటి మానవులను ప్రేమించడం నేర్చుకోండి ! - *హాడిస్*

★ గాలి కన్పించకుండానే నిప్పును ప్రజ్వరిల్ల చేస్తోంది. అలాగే ప్రత్యక్షంగా కన్పించకున్నా ప్రేమ సౌరభం గుబాళిస్తుంది. - *రోగర్ మార్టిన్*

★ దృఢ నిర్ణయం పొగరుగా మారకూడదు. తీర్మానం అనేది మొండి పట్టుకు దారితీయకూడదు. కానీ, అవి సాధారణంగా అలాగే జరుగుతుంటాయి. అన్నిటికీ ప్రేమ ఒక్కటే విరుగుడు. - *స్వామి చిన్మయానంద*

ప్రకటన

★ ఏనభై శాతం గందరగోళం, ప్లస్ పదిహేను శాతం డిస్కౌంట్ కలిస్తే ఒక అడ్వర్టయిజ్‌మెంట్ (ప్రకటన). - *ఫ్రెడ్ ఎల్లెన్*

ఫలం

★ విత్తు నాటిన వాడే ఫలాన్ని పొందాలి. - *గురునానక్*

★ జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది. - *బిచర్*

★ ఫలితం లేని ఇంద్రియ సుఖాలలో ఆనందాన్ని అన్వేషించడం మాని, దానిని మనలోనే వెతుక్కోవాలి. - *స్వామి శివానంద*

సమాజం

★ సహృదయం, కరుణ ఉన్న వ్యక్తి సమాజాన్ని జయించగలడు. - *ఎమర్సన్*

★ దేశానికి గాని, సమాజానికిగాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో - ఆత్మ విశ్వాసంతో వున్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది. - *అంబేద్కర్*

★ సమాజ శక్తి సాహిత్యానికి గీటు రాయి సమాజం కోరేది సాహిత్యంలో విశ్వ శ్రేయస్సు. - *జి.వి. సుబ్రహ్మణ్యం*

★ నదుల నిండా నీరుంటుంది. కాని ఆ నీరు నదులు త్రాగవు. చెట్లనిండా పళ్ళున్నా అవి చెట్లు తినవు. మేఘాలు వర్షించి పంటలు పండిస్తాయి. కాని ఆ పంటల్ని మేఘాలు తినవు. అలాగే లోకంలో ధర్మాత్ములైనవారు తాము సంపాదించింది తాము అనుభవించక సమాజ శ్రేయస్సు కోసం వాడతారు. - *ట్రేడర్ హార్న్*

★ సామాజిక విధానం మాత్రం మనకు తెలీకుండానే బంధువుల్ని ఏర్పరుస్తుంది. - *మిజ్నెర్*

బలం

★ పెద్దగా అరిచి, తన వాదన నమ్మాలని చూసే వారి వాదం ఎప్పుడూ బలం లేనిదే - *హెన్‌స్టెన్*

బహిర్గతం

★ మీరే పని చేసినా, మీ వరకు మీరు ఈ ప్రపంచంలో న్యాయంగా ఉండండి. మీ ఆలోచనలను కప్పి పుచ్చుకండి. మీ ఆలోచనలను బహిర్గతం చేయడాన్ని సిగ్గుపడవలసినట్లుగా భావిస్తే, ఆ తరహా ఆలోచనలే సిగ్గు పడాల్సినవిగా గుర్తించండి ! - *గాంధీజీ*

బహుశా

★ తాము మోసపోయానని ఒప్పుకొనే వాడు బహుశా ఎవరూ ఉండరు. అయినా తాము తప్పు చేశామని మనస్ఫూర్తిగా ఒప్పుకొనే వ్యక్తుల్ని అంత తేలిగ్గా చూడలేం ! - **సైమన్**

బస

★ నూరు మంది పురుషులు చేరినచోట ఒక బస ఏర్పడుతుందేమోగాని, ఆడది లేనిచో గృహం ఏర్పడదు. - **చైనా సూక్తి**

బాధ

★ నా ఉపన్యాసం కారణంగా బాధపడ్డానే కానీ, మౌనం కారణంగా నేనెప్పుడూ బాధపడలేదు. - **పబ్లియస్ సైరుస్**

బానిస

★ వివాహం పురుషుణ్ణి రాక్షసుడిగా స్త్రీని బానిసగాను చేస్తుంది. - **ఎడ్వర్డ్ కార్పెంటర్**

బాగు

★ ఒక పనిని బాగా చేయడం మాత్రమే కాకుండా మరింత బాగా చేయాలన్న అదనపు కోరికను కలిగి ఉండడాన్ని సామర్థ్యం అంటారు. - **హెచ్. గిల్బర్ట్**

బయట

★ ఇంటిలో ఒక శత్రువును కలిగి ఉండటం కంటే బైట వెయ్యిమంది శత్రువులను కలిగి ఉండటం మంచిది. - **అరబిక్ సూక్తి**

బహుమతి

★ నమ్మకాన్ని సాధించడం అన్నది ప్రేమించబడడానికి మించిన గొప్ప బహుమతి అవుతుంది. - **జె. మెక్ డొనాల్డ్**

★ పవిత్రమూ, బల సంపన్నమూ అయిన మనస్సే అతి శక్తివంతమైనది. - **స్వామీ శివానంద**

★ ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తను మంచి చేసుకున్నవాడు అవుతాడు. ఇది పరిణామంలో మాత్రమే కాకుండా, అతడి పనిలోనూ వ్యక్తం అవుతుంది. మంచి చేయాలన్నదే అతడికి లభించే బహుమతి అవుతుంది. - **సెనెకా**

బదులు

★ ఖర్చుచేసిన కొంత మొత్తానికి బదులుగా, ఏమాత్రం బదులు పొందలేని ఖచ్చితమైన మార్గాన్ని జూదం అంటారు.. - **మిజినెర్**

★ నీవు ఏం మాట్లాడాలో - ఏం బదులు చెప్పాలో ముందుగా ఆలోచించుకో. కాని ఆలోచించినది అంతా మాట్లాడకు. ఆలోచనలు మాత్రమే నీవి. అవి బయట పడితే మాత్రం నీవి కావు. - **డిలాన్**

★ బాగా వదంతుల్ని కాచి వడపోస్తే అదే చరిత్ర - **కార్లయిల్**

★ శీల సమగ్రత ఉండే జ్ఞానం లోపించినవాడు కడు బలహీనుడు - ఉపయోగం లేనివాడు అవుతాడు. గుణవంతుడు కాని జ్ఞాని ప్రమాద భరితుడు. - **జాన్సన్**

★ మనకు బంధువుల్నిచ్చేది భగవంతుడు. మిత్రుల్ని చేసుకొనేది మనమే ! - **హాజలిట్**

★ జీవితం బరువు బాధ్యతల్ని ఆనందంతో వహించడం నేర్చాలి. - **భాగవతం**

బీద

★ ప్రతి వ్యక్తి తన కోర్కెలు - అనుభూతుల నిష్పత్తిని బట్టి బీదవారుగాని, ధనవంతులుగాని అవుతారు. - **జాన్సన్**

బోధ

★ ఒక విషయం మనకు క్షుణ్ణంగా తెలిసినపుడే, దాన్ని ఇతరులకు బోధ చేయాలి. - **ట్రియోన్ ఎడ్వర్డ్స్**

★ సలహాలు - బోధలు అనేవి బజార్లో ఎక్కడ పడితే అక్కడ దొరుకుతాయి. పైగా అవసరాన్ని మించి. - **జాక్ బిల్లింగ్స్**

★ ఈ జగత్తు అంతా ఒక తెరపై గీయబడ్డ బొమ్మ. - **రమణమహర్షి**

★ బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు. - **అండర్సన్**

★ బానిసత్వం తప్పుకానప్పుడు ప్రపంచంలో ఇక ఏ తప్పు, తప్పు క్రిందికి రాదు. - **లింకన్**

★ ఎవరికైనా విమర్శా బాధ తప్పదు. చివరికి సింహమైనా ఈగల బాధ నుంచి తప్పించుకోలేదు. *- జర్మన్ సూక్తి*

★ బానిసకు బాధలు ఎక్కువ, స్వతంత్రుడికి బాధ్యతలు ఎక్కువ. *- గాంధీజీ*

బంధ్లు

★ మీరు సరైన త్రోవపై ఉన్నా సరే.... అక్కడ తిష్ఠ వేస్తే బండ్లు మీపై నుండి వెళ్లి పోతాయి. *- విల్ రోగర్స్*

భేదం

★ వివేకవంతుడికీ - చురుకయిన వ్యక్తికీ మధ్య ఒకే ఒక భేదం ఉంది. చురుకైన వ్యక్తికి ఏం మాట్లాడాలో తెలిస్తే, తెలివైన వ్యక్తికి చెప్పాలా - చెప్పకూడదా అనే వివేకం ఉంటుంది. *- రోష్ ఫోకాల్డ్*

★ ఎలా పుస్తకాలను చదవాలో తెలిసిన వ్యక్తికి తనను తాను బాగా పెంచుకొనే శక్తి ఉంటుంది. అంటే..... అతని వద్ద తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకొనే శక్తి; ఆసక్తికరమైనదిగా మార్చుకొనే శక్తి ఉంటుంది. *- ఆల్డస్ హక్స్‌లీ*

భయం

★ వెయ్యి తుపాలకుల కంటే, వ్యతిరేకించే నాలుగు వార్తాపత్రికలకు భయపడాలి. *- నెపోలియన్*

★ మగవారిలో మహా బలవంతులు, ఆడవారిలో అతి సుకుమారులు పెళ్లికి భయపడతారు. *- ఆల్‌ఫ్రెడ్*

★ ఒక పని అంటే గానీ - లేదా దాని వల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం. *- మహాత్మాగాంధీ*

★ భయం ఆలోచనలోనే జనిస్తుంది. *- జిడ్డు కృష్ణమూర్తి*

భవిష్యత్

★ మన భవిష్యత్తు ప్రారబ్ధం చేతిలో కాదు........మనచేతిలోనే ఉంది. *- జూల్స్ జుస్సరాండ్*

★ అంతా కోల్పోయినప్పటికీ, భవిష్యత్ అనేది మిగిలే ఉంటుంది. *- బోవీ*

భగవంతుడు

★ నిష్కల్మషంగా ప్రేమించిన వాని హృదయం భూలోక స్వర్గమే ! సందేహం లేదు. ఎందుకంటే అతనిలో భగవదంశ కనిపిస్తుంది. భగవంతుడంటేనే ప్రేమ. *- లామ్మాన్*

★ ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగ తెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు. *- రమణ మహర్షి*

★ భగవంతుడు ముఖాన్ని మాత్రమే ఇస్తే, మనం దానికి ఓ వైఖరి ఇస్తున్నాం! *- ఫాంటిన్*

★ భగవద్భక్తి పుస్తకాలు చదవడంవల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత. *- రామకృష్ణ పరమ హంస*

మనం

★ మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది. మనం ఎలా ఉన్నామో సమూహం చెబుతుంది. *- సెసిల్*

★ మనం ఇష్టపడినది దక్కనపుడు, మనకు దక్కిన దానినే ఇష్టపడాలి. *- రామకృష్ణ పరమ హంస*

★ మనం ఇతరుల కోసం ఏం చేస్తామో, అది మన శక్తికి నిదర్శనం. మనం ఇతరుల కోసం ఏ బాధల్ని అనుభవిస్తామో, అది మన ప్రేమకు నిదర్శనం. *- జి.బి.ఎస్. డబ్ల్యు. కాట్*

మనోధర్మం

★ మానవుని సంకల్పాలను అనుసరించి, అతని మనోధర్మం రూపొంది - పరిపుష్ఠత పొంది వర్తిస్తోంది. *- బౌద్ధ ధమ్మపధం*

★ కంటికి ఎదురుగా లేని వ్యక్తి మనసు నుంచీ మాయం కావడానికి అట్టే రోజులు పట్టదు. *- థామస్ కెంపిస్*

మూర్ఖుడు

★ గాజు బంగారంతో కలిసి మరకతకాంతినిస్తుంది. అట్లే మంచి వాళ్ల సాంగత్యం వల్ల మూర్ఖుడు కూడా నిపుణుడిగా చెల్లుబాటు అవుతాడు. *- సంస్కృత సూక్తి*

★ వాస్తవికత లేని కల మూర్ఖుల స్వర్గం లాంటిది. నిద్రపోతూన్నంత వరకూ అక్కడ ఏదైనా సాధ్యమే ! *- లోవెల్*

★ కొట్టినపుడు వినిపించే ధ్వనిని బట్టి, ఆ పాత్ర (కుండ) గట్టిదా, ఓటిదా అనే సంగతి తెలిసిపోయినట్లే - మనుషులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెల్సిపోతుంది. *- డెమోస్త నీస్*

★ మీరు వివేక సంపన్నులయినపుడు మౌనం మూర్ఖత్వ మవుతుంది. కానీ, మీరు మూర్ఖులయినపుడు మౌనం వివేకమవుతుంది. *- ఇటలీ సూక్తి*

★ డజను మంది వివేకవంతులు ఒక గంటలో అడిగే ప్రశ్నల కన్నా, ఒక్క నిముషంలో మూర్ఖుడు ఎక్కువగా ప్రశ్నలు వేయగలడు. *- లెనిన్*

మగవాడు

★ ప్రతి మగవాడూ తన గొప్ప చెప్పుకోడానికి మరొకర్ని వెతికితే, ప్రతి స్త్రీ తన తల మోపడానికి మరొకరి భుజం వెతుకుతుంది. *- మెంకిబ్*

మరింత మంచి

★ మంచిగా ఆలోచించడం వివేకంతో కూడినది. మంచి ప్రణాళిక తయారు చేసుకోవడం మరింత మంచిది. మంచిగా చేయడం ఇంకా చాలా ఎక్కువగా మంచిది. *- పర్షియన్ సూక్తి*

మరుపు

★ మనిషి ఆకలితో ఉన్నప్పుడు, అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు. *- అవ్వైయార్*

మితం

★ మితాహారం శరీరానికి మంచిది. మిత భాషణం మనస్సుకు మంచిది. *- సంస్కృత సూక్తి*

మిత్రుడు

★ మనలో ఉన్న లోపాల వంటి లోపాలుగల వ్యక్తుల్తోనే నిజంగా మనం మైత్రిగా ఉంటాం ! *- జార్జిజొనాధన్*

నిజమైన మైత్రి నీ దుఃఖాన్ని భాగిస్తుంది. ఆనందాన్ని (ఎక్కువ చేసేలా) హెచ్చిస్తుంది. *- ఆంగ్ల సూక్తి*

★ శత్రువు ఇచ్చే కపటమైన ముద్దుల కన్నా, మిత్రుని చేతి దెబ్బలే మిన్న. *- థామస్ ఎ. బెకట్*

★ అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు. *- వార్విక్*

★ కొత్త మిత్రుల్ని సంపాదించుకోలేని వ్యక్తి, జీవించే కళను పోగొట్టుకున్న వ్యక్తి అవుతాడు. *- కన్‌ఫ్యూషియస్*

★ మన మిత్రులను నమ్మకపోవడం అన్నది, వారిచేత వంచింపబడటం కంటే చాలా అవమాన కరమైన విషయం *- రోఛెఫోకాల్డ్*

ఒక మంచి మిత్రుడ్ని కోల్పోయినప్పుడు వ్యక్తి కొద్దిగా చనిపోతాడు. *- డెన్మార్క్ సూక్తి*

★ రహస్యంగా మీ మిత్రుల్ని విమర్శించండి. బహిరంగంగా వారిని పొగడండి. *- సైరస్*

★ మిత్రత్వం సాయంకాలపు నీడలాంటిది. జీవితపు సూర్యుడు అస్తమిస్తు న్నప్పుడు, అది బలాన్ని చేకూరుస్తుంది. *- లాఫాంటైరె*

★ మిత్రులు, శ్రేయోభిలాషులు చూసినట్లుగా, మనల్ని మనం తరచుగా చూసుకోలేం. *- ఫ్రెడరిక్ లీ*

★ మిత్రత్వం కోసం ప్రాణం ఇవ్వడం కష్టం ఏమీ కాదు. అంతటి త్యాగం చేసే స్నేహితుడిని పొందడమే కష్టం. *- హోమ్*

మతం

★ ప్రకృతిని గరించిన భయమే, మత స్థాపనకు దారి తీసింది. *- బెర్ట్రాండ్ రస్సెల్*

★ మతం అనేది దీన జనోద్ధరణ కన్నా ముఖ్యమైనది కాదు. ఈ మతం భాష. కర్మకాండలో లేదు. *- గాంధీజీ*

మనసార

★ తాను మనసార ప్రేమించే స్త్రీని ఏ పురుషుడూ ఇతరుల ముందు పొగడడు. *- టెకెర్మన్*

★ మనిషి జీవితంలో ముందడుగు వెయ్యడానికి రెండు కారణాలు. ఒకటి భయం, రెండు శ్రద్ధ. *- మార్క్స్ఓరెల్*

మోసం

★ కొంతమందిని ఎల్లకాలం, అందరినీ కొంతకాలం నీవు మోసం చేయగలవేమో కానీ, ఎల్లకాలం అందర్నీ మోసం చేయాలనుకోవడం అసాధ్యం *- అబ్రహాం లింకన్*

★ నిన్ను నువ్వు మోసగించుకున్నంతగా ఇంకొకరు నిన్ను మోసగించరు. *- గోథే*

మాట్లాడు

★ సూటిగా విషయాన్ని గురించి మాట్లాడండి. మీరు చెప్పదలుచుకున్న విషయం చెప్పిన వెను వెంటనే మీ ప్రసంగాన్ని ముగించండి. మీరు మాటలాడే ప్రతి మాటనూ, రాసే ప్రతి వాక్యాన్ని బాగా అర్థం చేసుకోండి. *- జాన్ నీల్*

మోటు

★ కృతజ్ఞత అన్నది గొప్పగా అలవరుచుకున్న గుణాల ఫలం. దీనిని మనం మోటు మనుషులలో చూడలేము. అంత నాజూకైనది. *- శా. జాన్సన్*

'లా'లూచీ

★ ముగ్గురు వ్యక్తులతో మనం ఎన్ని పేచీలకూ - లాలూచీలకూ దిగరాదు. వారు ఒకరు డాక్టరు రెండో వారు మతాచార్యుడు. మూడోవారు లాయరు. *- వాల్‌పోల్*

లోకజ్ఞానం

★ అసాధారణమైన లోకజ్ఞానాన్ని ప్రపంచం వివేకం అనే పేరుతో పిలుస్తుంది. *- చామ్లర్స్*

వలపు

★ వయసులోని వలపు క్షణికం అంటూ ఈసడించకండి ! అద్దంలో ముఖాన్ని చూసుకోనిదెవరు ? *- లోగన్ స్మిత్*

వాణిజ్యం

★ వాణిజ్యం రాజ్యమేలే చోట నైతికత దిగజారుతుంది. వ్యాపారంలో వేసే తొలి తప్పటడుగు ఏమిటంటే...వ్యాపారంలో అడుగు పెట్టడమే. *- బెంజమిన్ ఫ్రాంక్లిన్*

వినియోగదారుడు

★ మన ఆవరణలోకి వచ్చిన అతి ముఖ్యమైన వ్యక్తి వినియోగదారుడు...

★ అతడు మనపై ఆధారపడిలేడు. మనమే అతనిపై ఆధారపడి ఉన్నాం!.....

★ మన పనికి అతడు ఏ విధంగానూ అతరాయం కాదు. అతడికి సేవచేయడమే మనపని.

★ వినియోగదారుడు సేవ చేసే అవకాశం మనకల్పించాడు. *- మహాత్మాగాంధీ*

విద్య

★ విద్యావంతుడికి పరదేశం - ఉద్యోగికి దూరభూమి లేదు. *- సంస్కృత సూక్తి*

★ విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. అందుకే విద్యావంతుడు అజేయుడు.

- మాక్సింగోర్కీ

వివాహం

★ ఒడ్డునున్న వాళ్లను వివాహం అనే ఏట్లోకి లాగే వరకూ, అందరికీ సందడే! ఆ తర్వాత మునిగితే ఎవరికీ పట్టదు. - జాన్‌రస్కిన్

★ ఎవరైతే, తన భార్య పెట్టే ఖర్చుకంటే అధికంగా సంపాదించగలడో అతడు విజయవంతమైన భర్తగా రాణిస్తాడు. మరి అలాటి భర్తను వెతుక్కోగలిగేదే విజయవంతమైన భార్య అనిపించుకుంటుంది.

- ఫ్రెంచ్ సూక్తి

విశ్వాసం

★ మీరు తిరిగి రాగలరన్న దృఢ విశ్వాసంతోనే ఇల్లువదలి బయలు దేరండి.

- రోగర్ అల్లెన్

విశ్వరూపం

★ విశ్వరూప సందర్శనం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే - 'ఈ లోకంలో ద్వేషించదగింది ఏదీ లేదు'....అనేది తెలిసిరావడం. విరుద్ధ ధర్మాలు కలగిన కుడి - ఎడమలు; గట్టిపళ్లు - మెత్తని నాలుక పక్కపక్కనే ఒకేచోట శరీరంపై ఎలా స్థానం పొందాయి ? సమాజంలో కూడా దీన్ని ఇదే సమ భావనతో చూడగలగాలి. - చిన్నజీయర్ స్వామి

వేగం

★ ప్రతీదీ అతి వేగంగా సాధించాలని ప్రజాస్వామ్యంలో అనుకోవచ్చు ! కానీ, కొండపై నుంచి క్రిందికి దొర్లడం ఒక్కటే అతి త్వరితంగా సాధించగలిగేది అనే విషయం గుర్తుంచుకోవాలి. - సర్ జేమ్స్ జీన్స్

★ ప్రతి విప్లవం ఆదిలో ఒక వ్యక్తి బుర్రలో తోచే ఆలోచనగానే ఆరంభం

- ఎమర్సన్

వైఫల్యం

★ వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు. కొత్త ప్రేరణకు పునాది కావాలి!

- సాథే

★ జీవితంలో విజయాలకు చాలా ఉపాయాలున్నాయి. కానీ.....మనం 'పని' చెయ్యనిదే, అవి పనిచేయవు. - షేక్స్పియర్

★ అపజయం అంచుల వరకు పోకుండా లభించే విజయంతో పులకింత ఉండదు. - విలియం పెడర్

వివేకం

★ సంఘటన జరిగిపోయిన తర్వాత వివేకంతో ఉండడం చాలా తేలికవుతుంది.

- రష్యన్ సూక్తి

వాంఛితం

★ మనుషుల్లోని దైన్యాన్ని - మౌఢ్యాన్ని ఆధారంగా చేసుకు మెల్లెక్క బూనే వాంఛితాలు తప్ప మిగతావన్నీ సమర్థనీయమే ! - కాన్రాడ్

శ

శత్రువు

★ మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది. - ఫ్రాన్సిస్ బేకన్

శక్తి

★ సౌందర్యం ఆనందం విడదీయరాని శక్తులు. - అరవిందయోగి

★ విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. విద్యావంతుడు అజేయుడు.

- మాక్సింగోర్కీ

శిశువు

★ ప్రతి శిశువూ ఒక కళాకారుడే ! వచ్చిన చిక్కంతా మనం ఎదగడం ప్రారంభించినప్పుడు - కళాకారుడిగా ఎలా ఉండగలగడం ? అనేదే !

- పాబ్లో పికాసో

శృంగారం

★ జీవితానికి పునాది ఆరోగ్యకర శృంగారంలోనే ఉంది. - ఆస్కార్ వైల్డ్

★ శృంగారం జీవితం పునాదిలోనే ఉంది. దాన్ని అర్థం చేసుకోలేనంతకాలం జీవితం సమగ్రంగా అర్థంకాదు. - హావ్‌లాక్ ఎల్లిస్

శుభ్రం

★ ప్రతి ఒక్కరు తమ ప్రాంగణాన్ని చిమ్ముకుంటే మొత్తం ప్రపంచం పరిశుభ్రం అవుతుంది. - గోథె

శరీరం

★ మనిషి తన సమ్మతిని తెలియచేసేంత వరకూ శరీరం వయసు మళ్లదు. - ఫ్రెంచ్ సూక్తి

శ్మశానం

★ ఒకప్పుడు ప్రపంచంలో గొప్పవాళ్లం అనుకున్న వాళ్లు. అనిపించుకున్నవాళ్లు నేడు శ్మశానంలో నామరూపాల్లేకుండా ఉన్నారు. - క్లిమెన్సో

శాంతి

★ మీరు తప్ప మీకు శాంతిని ఎవరూ ప్రసాదించలేరు. సిద్ధాంతాల పాలనలో విజయాన్ని సాధించినప్పుడే, మీకు మానసిక శాంతి లభిస్తుంది. - ఎమర్సన్

స్వప్నాలు

★ అజీర్ణం సృష్టించిన నిశా శిశువులే స్వప్నాలు - చార్లెస్ చర్చిల్

సమస్య

★ సమస్యను చూసి లేదా సమస్య కారణంగా భయపడకండి. శాంతంగా ఉండండి. అధ్యయనం చేయండి. ఆందోళన పడకండి. దానిపైనే దృష్టి కేంద్రీకరించండి. పరిష్కారం కొంత అపాయంతో కూడుకున్నదయినా, దాని ప్రకారమే నడవండి. - జార్జ్ షిన్

సంబంధం

★ సంబంధం అన్నది వజ్రం లాంటిది. కోసి మెరుగుపెట్టినపుడే దాని అందం, వైభవం పెరుగుతుంది. - టాగూర్

సమూహం

★ చీమలు మంచి పౌరులు. అవి సమూహపు బాగోగులకు ప్రాధాన్యత నిస్తాయి...... - థోరియో

సందేహం

★ సందేహం స్నేహానికి విషం వంటిది. - అగస్టిన్

స్నేహితుడు

★ పుస్తకం అనేది నోరు తెరవని ఉపన్యాసకుడు మౌనం వహించిన మహాకవి. ఒంటరి తనాన్ని పోగొట్టే స్నేహితుడు. - సౌమిత్రి

సంగీతం

★ వివేకం మనస్సుకు సంగీతం లాంటిది. - జాన్సన్

సలహా

★ సలహా అనేది ఎవరికి అత్యవసరమో, వారికే రుచించదు. - జాన్సన్

సంస్కరణ

★ విరుద్ధాచారాలను సవరించేది సంస్కరణ. అధికారాన్ని మార్చడమే విప్లవం - బుల్వర్

సోమరితనం

★ సోమరితనం పేదరికాన్ని, భోగభాగ్యాలు లేమిని పక్కపక్కనే కలిగి ఉంటాయి. - హంగేరి సూక్తి

స్వాతంత్ర్యం

★ కడుపు కాలుతున్న నిరుద్యోగికి వ్యక్తి స్వాతంత్ర్యం గూర్చి చెప్పడం వ్యర్థం. అర్థరహితం - స్టాలిన్

సంతోషం

★ ఇతరుల సుఖ సంతోషాలను, మీ సుఖసంతోషాల వలెనే భావించడం; అట్లే ఇతరులకొచ్చిన సమస్యలను కూడా మీ సమస్యల్లాగానే భావించడంలోనే సంతోషకరమైన జీవన రహస్యము దాగి ఉన్నది, అంటే......ఇతరుల్ని మీరు సంతోష పరచగలిగితే, సంతోషం అనేది తద్వారా మీకు లభిస్తుందన్న మాట ! - *విస్కౌంట్ జోవిట్*

★ ఇతరులకు సంతోషాన్ని కలిగించకుండా సంతోషాన్ని పొందే అధికారం, ధనాన్ని ఉత్పత్తి చేయకుండా ధనాన్ని వాడుకునే అధికారం మనకు లేవు. - *జార్జి బెర్నార్డ్ షా*

★ సంతోషం అనాకారితనాన్ని సమాధి చేస్తుంది. అందాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతుంది. - *ఏమియల్*

★ న్యాయాన్ని పొగిడినట్లుగా సంతోషాన్ని ఎవరూ కీర్తించరు. సాధారణంగా సంతోషాన్ని పై నుంచి ప్రసరించిన 'దీవెన'గా భావిస్తారు. పొగడ్తకంటే సంతోషం చుట్టూనే ఔన్నత్యం దైవత్వం మనకి కనిపిస్తాయి. - *అరిస్టాటిల్*

★ సంతోషంగా ఉన్నప్పుడు ఎవరూ కపటులుగా ఉండరు. - *జాన్సన్*

★ నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికీ - ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం - *ఎమర్సన్*

★ సర్వ ప్రపంచాన్నీ సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే...... - *సెనెకా*

★ ఆత్మధ్యానంతో సంతోషం లభిస్తుందా ? లేదు.....అది అవతలి వారినుంచి స్వీకరించడంలో ఉంది. - *శామ్యూల్ జాన్సన్*

★ ఎదుటివారిని సంతోషింపజేసే ప్రయత్నంలోనే. నిజమయిన సంతోషం ఇమిడి ఉంది. - *గ్రేటాపారుర్*

★ సంతోషం సంఘటనల మూలంగా లభించేదికాదు. మనస్సులోని మధనం ద్వారా జనిస్తుంది. - *ఆలైస్ మేవెల్*

★ అందరికంటే ఆనందం పొందే వ్యక్తి ఎవరు ? ......ఇతరుల సుగుణాల్ని మెచ్చుకోగలిగి, ఇతరుల సుఖంచూసి ఆనందించగల మనిషి - *గెథే*

★ దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూకాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే ! - *ఆర్.జి. ఇంగర్సాల్*

స్వభావం

★ ఇతరుల చెడు స్వభావాన్ని సహించడమే, మంచి స్వభావం గల వారి గొప్ప గుణం. - *ఎంప్సన్*

★ మానవుడన్నాక ఏవో గుణ దోషాలుండడం సహజమే ! ఏదో ఆవేశం వల్ల కటువుగా మాట్లాడినంత మాత్రాన అతడి స్వభావం అంతేకాబోలు అనుకోరాదు. - *శరత్‌చంద్ర*

★ సూర్యుని యొక్క నిజరూపాన్ని మనం సూర్యోదయ సమయంలోనూ- అస్తమయ సమయంలోనూ మాత్రమే చూసినట్లు, బాల్య నిర్యాణ సమయాల్లో మాత్రమే సహజ స్వభావం చూడగలం - *బాయిల్*

సత్యం

★ స్నేహం, సత్యం కంటే గొప్పదేం కాదు. - *అరిస్టాటిల్*

సగం

★ ఏ పనినైనా సగం చేయడాన్ని చూచి నేను సహించలేను ! చేస్తున్న పని సరైందైతే ధైర్యంతో చేయండి. తప్పు అయితే, చెయ్యకుండా వదిలెయ్యండి. - *క్యాటో*

స్థాయి

★ మన స్థాయికి మించిన అలవాట్లను ఎన్నడూ అలవరుచుకోరాదు. ఒకరోజు పెద్ద బంగళాలో ఉంటే - మరో రోజు గుడిసెలో ఉండటానికి కూడా సిద్ధంగా ఉండాలి. - *గాంధీజీ*

సమయం

★ ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది. - *చార్లెస్ బక్స్‌టన్*

★ చాలా బాగా వాడుకోబడిన సమయం బాగా జీవించిన సమయం అవుతుంది. - *జరాతుష్ట్ర*

స్వార్థం

★ ప్రతి మానవునిలోను ఆవరించి ఉన్న పిశాచం స్వార్థపర్వతమే ! స్వార్థంలో ప్రతి అంశం, ప్రతి భాగం పిశాచమే ! స్వార్థాన్ని ఓ వైపునుంచి తరిమేస్తూంటేనే మరోవైపునుంచి భగవంతుడు ప్రవేశిస్తాడు. వెలుగూ చీకటి కలిసి ఉండలేవు గదా ! - *వివేకానంద*

★ సాహసించి పనులు చేసేవారినే గెలుపు త్వరగా గెలుస్తుంది. **- సంస్కృత సూక్తి**

సాహిత్యం

★ సాహిత్యం ప్రతిభా సంపన్నుల పెట్టుబడి. ఆ తరువాతి కాలంలో అది మంచి ఫలితాలను ఇస్తుంది. **- జాన్ బర్రోస్**

స్త్రీ

★ జీవితంలో గమ్యాన్ని చేరటానికి పురుషులు పెళ్లి చేసుకుంటారు. జీవితాన్ని ఆరంభించడానికి స్త్రీలు పెళ్లి చేసుకుంటారు. **- ఎ. డుపూయ్**

★ మానవ నాగరికతను చాలావరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే! **- ఎమర్సన్**

★ పురుషులు అబద్ధాలాడటానికి జన్మిస్తే, వాటిని వినడానికి పుట్టారు స్త్రీలు **- జాన్‌గ్రె**

★ ఎవరు కాల్చినా ప్రతి తుపాకీ గుండు ఎవరో ఒక స్త్రీ హృదయాన్ని గాయం చేస్తుంది. **- ఇందిరాగాంధీ**

సాధ్యం

★ ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు. **- ఎల్లెన్ గ్లాస్గో**

స్నేహం

★ స్నేహం నిదానంగా వికసించేది. నెమ్మదిగా వర్ధిల్లేది ఒకరి నొకరు అర్థం చేసుకోవడం వల్ల - త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది. **- సిసిరో**

★ సృష్టిలో అతి గొప్పది - అత్యంత సుందరమైనది స్నేహం. **- ఎమర్సన్**

★ అల్ప జ్ఞానులు నిజమైన స్నేహాన్ని అర్థం చేసుకోలేరు. **- లాబ్రయిర్**

★ ఆహ్లాదమైన జీవితానికి కోటవంటిది స్నేహం ప్రేమించటము, ప్రేమించబడటం జీవితంలో అత్యంత మధురమైన అంశాలు. **- సిడ్నీ స్మిత్**

★ స్నేహం దైవదత్తం మానవుడికి దేవుడిచ్చిన వరాలన్నిటిలోకి ఉత్తమమైనది. **- బెంజిమిన్ డిస్రేలి**

'లా'లూచీ

★ ముగ్గురు వ్యక్తులతో మనం ఎన్ని పేచీలకూ - లాలూచీలకూ దిగరాదు. వారు ఒకరు డాక్టరు రెండో వారు మతాచార్యుడు. మూడోవారు లాయరు. **- వాల్‌పోల్**

లోకజ్ఞానం

★ అసాధారణమైన లోకజ్ఞానాన్ని ప్రపంచం వివేకం అనే పేరుతో పిలుస్తుంది. **- చాల్మర్స్**

వలపు

★ వయసులోని వలపు క్షణికం అంటూ ఈ సడించకండి ! అద్దంలో ముఖాన్ని చూసుకోని దెవరు ? **- లోగన్ స్మిత్**

వాణిజ్యం

★ వాణిజ్యం రాజ్యమేలే చోట నైతికత దిగజారుతుంది. వ్యాపారంలో వేసే తొలి తప్పటడుగు ఏమిటంటే...వ్యాపారంలో అడుగు పెట్టడమే. **- బెంజమిన్ ఫ్రాంక్లిన్**

వినియోగదారుడు

★ మన ఆవరణలోకి వచ్చిన అతి ముఖ్యమైన వ్యక్తి వినియోగదారుడు...

★ అతడు మనపై ఆధారపడిలేడు. మనమే అతనిపై ఆధారపడి ఉన్నాం!.....

★ మన పనికి అతడు ఏ విధంగానూ అతరాయం కాదు. అతడికి సేవచేయడమే మనపని.

★ వినియోగదారుడు సేవ చేసే అవకాశం మనకల్పించాడు. **- మహాత్మాగాంధీ**

విద్య

★ విద్యావంతుడికి పరదేశం - ఉద్యోగికి దూరభూమి లేదు. **- సంస్కృత సూక్తి**

★ విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. అందుకే విద్యావంతుడు అజేయుడు.

- మాక్సింగోర్కీ

వివాహం

★ ఒడ్డునున్న వాళ్లను వివాహం అనే ఏట్లోకి లాగే వరకూ, అందరికీ సందడే! ఆ తర్వాత మునిగితే ఎవరికీ పట్టదు. *- జాన్‌రస్కిన్*

★ ఎవరైతే, తన భార్య పెట్టే ఖర్చుకంటే అధికంగా సంపాదించగలడో అతడు విజయవంతమైన భర్తగా రాణిస్తాడు. మరి అలాటి భర్తను వెతుక్కోగలిగేదే విజయవంతమైన భార్య అనిపించుకుంటుంది.

- ఫ్రెంచ్ సూక్తి

విశ్వాసం

★ మీరు తిరిగి రాగలరన్న దృఢ విశ్వాసంతోనే ఇల్లువదలి బయలు దేరండి.

- రోగర్ అల్లెన్

విశ్వరూపం

★ విశ్వరూప సందర్శనం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే - 'ఈ లోకంలో ద్వేషించదగింది ఏదీ లేదు'....అనేది తెలిసిరావడం. విరుద్ధ ధర్మాలు కలగిన కుడి - ఎడమలు; గట్టిపళ్లు - మెత్తని నాలుక పక్కపక్కనే ఒకేచోట శరీరంపై ఎలా స్థానం పొందాయి ? సమాజంలో కూడా దీన్ని ఇదే సమ భావనతో చూడగలగాలి. *- చిన్నజియర్ స్వామి*

వేగం

★ ప్రతీదీ అతి వేగంగా సాధించాలని ప్రజాస్వామ్యంలో అనుకోవచ్చు ! కానీ, కొండపై నుంచి క్రిందికి దొర్లడం ఒక్కటే అతి త్వరితంగా సాధించగలిగేది అనే విషయం గుర్తుంచుకోవాలి. *- సర్ జేమ్స్ జీన్స్*

★ ప్రతి విప్లవం ఆదిలో ఒక వ్యక్తి బుర్రలో తోచే ఆలోచనగానే ఆరంభం

- ఎమర్సన్

వైఫల్యం

★ వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు. కొత్త ప్రేరణకు పునాది కావాలి!

- సాధె

★ జీవితంలో విజయాలకు చాలా ఉపాయాలున్నాయి. కానీ.....మనం 'పని' చెయ్యనిదే, అవి పనిచేయవు. *- షేక్స్పియర్*

★ అపజయం అంచుల వరకు పోకుండా లభించే విజయంతో పులకింత ఉండదు. *- విలియం పెడర్*

వివేకం

★ సంఘటన జరిగిపోయిన తర్వాత వివేకంతో ఉండడం చాలా తేలికవుతుంది.

- రష్యన్ సూక్తి

వాంఛితం

★ మనుషుల్లోని దైన్యాన్ని - మౌఢ్యాన్ని ఆధారంగా చేసుకు మెట్లెక్క బూనే వాంఛితాలు తప్ప మిగతావన్నీ సమర్థనీయమే ! *- కాన్రాడ్*

శత్రువు

★ మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది. *- ఫ్రాన్సిస్ బేకన్*

శక్తి

★ సౌందర్యం ఆనందం విడదీయరాని శక్తులు. *- అరవిందయోగి*

★ విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. విద్యావంతుడు అజేయుడు.

- మాక్సింగోర్కీ

శిశువు

★ ప్రతి శిశువూ ఒక కళాకారుడే ! వచ్చిన చిక్కంతా మనం ఎదగడం ప్రారంభించినప్పుడు - కళాకారుడిగా ఎలా ఉండగలగడం ? అనేదే !

- పాబ్లో పికాసో

శృంగారం

★ జీవితానికి పునాది ఆరోగ్యకర శృంగారంలోనే ఉంది. *- ఆస్కార్ వైల్డ్*

★ శృంగారం జీవితం పునాదిలోనే ఉంది. దాన్ని అర్థం చేసుకోలేనంతకాలం జీవితం సమగ్రంగా అర్థంకాదు. - హావ్‌లాక్ ఎల్లీస్

శుభ్రం

★ ప్రతి ఒక్కరు తమ ప్రాంగణాన్ని చిమ్ముకుంటే మొత్తం ప్రపంచం పరిశుభ్రం అవుతుంది. - గోథె

శరీరం

★ మనిషి తన సమ్మతిని తెలియచేసేంత వరకూ శరీరం వయసు మళ్లదు. - ఫ్రెంచ్ సూక్తి

శ్మశానం

★ ఒకప్పుడు ప్రపంచంలో గొప్పవాళ్లం అనుకున్న వాళ్లు. అనిపించుకున్నవాళ్లు నేడు శ్మశానంలో నామరూపాల్లేకుండా ఉన్నారు. - క్లిమెన్స్

శాంతి

★ మీరు తప్ప మీకు శాంతిని ఎవరూ ప్రసాదించలేరు. సిద్ధాంతాల పాలనలో విజయాన్ని సాధించినప్పుడే, మీకు మానసిక శాంతి లభిస్తుంది. - ఎమర్సన్

స్వప్నాలు

★ అజీర్ణం సృష్టించిన నిశా శిశువులే స్వప్నాలు - చార్లెస్ చర్చిల్

సమస్య

★ సమస్యను చూసి లేదా సమస్య కారణంగా భయపడకండి. శాంతంగా ఉండండి. అధ్యయనం చేయండి. ఆందోళన పడకండి. దానిపైనే దృష్టి కేంద్రీకరించండి. పరిష్కారం కొంత అపాయంతో కూడుకున్నదయినా, దాని ప్రకారమే నడవండి. - జార్జ్ షిన్

సంబంధం

★ సంబంధం అన్నది వజ్రం లాంటిది. కోసి మెరుగుపెట్టినపుడే దాని అందం, వైభవం పెరుగుతుంది. - టాగూర్

సమూహం

★ చీమలు మంచి పౌరులు. అవి సమూహపు బాగోగులకు ప్రాధాన్యత నిస్తాయి...... - థోరియో

సందేహం

★ సందేహం స్నేహానికి విషం వంటిది. - అగస్టిన్

స్నేహితుడు

★ పుస్తకం అనేది నోరు తెరవని ఉపన్యాసకుడు మౌనం వహించిన మహాకవి. ఒంటరి తనాన్ని పోగొట్టే స్నేహితుడు. - సౌమిత్రి

సంగీతం

★ వివేకం మనస్సుకు సంగీతం లాంటిది. - జాన్సన్

సలహా

★ సలహా అనేది ఎవరికి అత్యవసరమో, వారికే రుచించదు. - జాన్సన్

సంస్కరణ

★ విరుద్ధాచారాలను సవరించేది సంస్కరణ. అధికారాన్ని మార్చడమే విప్లవం - బుల్వర్

సోమరితనం

★ సోమరితనం పేదరికాన్ని, భోగభాగ్యాలు లేమిని పక్కపక్కనే కలిగి ఉంటాయి. - హంగేరి సూక్తి

స్వాతంత్ర్యం

★ కడుపు కాలుతున్న నిరుద్యోగికి వ్యక్తి స్వాతంత్ర్యం గూర్చి చెప్పడం వ్యర్థం. అర్థరహితం - స్టాలిన్

సంతోషం

★ ఇతరుల సుఖ సంతోషాలను, మీ సుఖసంతోషాల వలెనే భావించడం; అట్లే ఇతరులకొచ్చిన సమస్యలను కూడా మీ సమస్యల్లాగానే భావించడంలోనే సంతోషకరమైన జీవన రహస్యము దాగి ఉన్నది, అంటే......ఇతరుల్ని మీరు సంతోష పరచగలిగితే, సంతోషం అనేది తద్వారా మీకు లభిస్తుందన్న మాట ! **- విస్కౌంట్ జోవిట్**

★ ఇతరులకు సంతోషాన్ని కలిగించకుండా సంతోషాన్ని పొందే అధికారం, ధనాన్ని ఉత్పత్తి చేయకుండా ధనాన్ని వాడుకునే అధికారం మనకు లేవు. **- జార్జి బెర్నార్డ్ షా**

★ సంతోషం అనాకారితనాన్ని సమాధి చేస్తుంది. అందాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతుంది. **- ఏమియల్**

★ న్యాయాన్ని పొగిడినట్లుగా సంతోషాన్ని ఎవరూ కీర్తించరు. సాధారణంగా సంతోషాన్ని పై నుంచి ప్రసరించిన 'దీవెన'గా భావిస్తారు. పొగడ్తకంటే సంతోషం చుట్టూనే ఔన్నత్యం దైవత్వం మనకి కనిపిస్తాయి. **- అరిస్టాటిల్**

★ సంతోషంగా ఉన్నప్పుడు ఎవరూ కపటులుగా ఉండరు. **- జాన్సన్**

★ నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికీ - ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం **- ఎమర్సన్**

★ సర్వ ప్రపంచాన్నీ సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే...... **- సెనెకా**

★ ఆత్మధ్యానంతో సంతోషం లభిస్తుందా ? లేదు.....అది అవతలి వారినుంచి స్వీకరించడంలో ఉంది. **- శామ్యూల్ జాన్సన్**

★ ఎదుటివారిని సంతోషింపజేసే ప్రయత్నంలోనే. నిజమయిన సంతోషం ఇమిడి ఉంది. **- గ్రేటాపారుర్**

★ సంతోషం సంఘటనల మూలంగా లభించేదికాదు. మనస్సులోని మధనం ద్వారా జనిస్తుంది. **- ఆలైస్ మేవెల్**

★ అందరికంటే ఆనందం పొందే వ్యక్తి ఎవరు ? ....ఇతరుల సుగుణాల్ని మెచ్చుకోగలిగి, ఇతరుల సుఖంచూసి ఆనందించగల మనిషి **- గెథే**

★ దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూకాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే ! **- ఆర్.జి. ఇంగర్సాల్**

స్వభావం

★ ఇతరుల చెడు స్వభావాన్ని సహించడమే, మంచి స్వభావం గల వారి గొప్ప గుణం. **- ఎంప్సన్**

★ మానవుడన్నాక ఏవో గుణ దోషాలుండడం సహజమే ! ఏదో ఆవేశం వల్ల కటువుగా మాట్లాడినంత మాత్రాన అతడి స్వభావం అంతేకాబోలు అనుకోరాదు. **- శరత్‌చంద్ర**

★ సూర్యుని యొక్క నిజరూపాన్ని మనం సూర్యోదయ సమయంలోనూ-అస్తమయ సమయంలోనూ మాత్రమే చూసినట్లు, బాల్య నిర్యాణ సమయాల్లో మాత్రమే సహజ స్వభావం చూడగలం **- బాయిల్**

సత్యం

★ స్నేహం, సత్యం కంటే గొప్పదేం కాదు. **- అరిస్టాటిల్**

సగం

★ ఏ పనినైనా సగం చేయడాన్ని చూచి నేను సహించలేను ! చేస్తున్న పని సరైందైతే ధైర్యంతో చేయండి. తప్పు అయితే, చెయ్యకుండా వదిలెయ్యండి. **- క్వాటో**

స్థాయి

★ మన స్థాయికి మించిన అలవాట్లను ఎన్నడూ అలవరుచుకోరాదు. ఒకరోజు పెద్ద బంగళాలో ఉంటే - మరో రోజు గుడిసెలో ఉండటానికి కూడా సిద్ధంగా ఉండాలి. **- గాంధీజీ**

సమయం

★ ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది. **- చార్లెస్ బక్స్‌టన్**

★ చాలా బాగా వాడుకోబడిన సమయం బాగా జీవించిన సమయం అవుతుంది. **- జరాతుస్త్ర**

స్వార్థం

★ ప్రతి మానవునిలోను ఆవరించి ఉన్న పిశాచం స్వార్థపర్వతమే ! స్వార్థంలో ప్రతి అంశం, ప్రతి భాగం పిశాచమే ! స్వార్థాన్ని ఓ వైపునుంచి తరిమేస్తూంటేనే మరోవైపునుంచి భగవంతుడు ప్రవేశిస్తాడు. వెలుగూ చీకటి కలిసి ఉండలేవు గదా ! **- వివేకానంద**

★ సాహసించి పనులు చేసేవారినే గెలుపు త్వరగా గెలుస్తుంది. - **సంస్కృత సూక్తి**

సాహిత్యం

★ సాహిత్యం ప్రతిభా సంపన్నుల పెట్టుబడి. ఆ తరువాతి కాలంలో అది మంచి ఫలితాలను ఇస్తుంది. - **జాన్ బర్రోస్**

స్త్రీ

★ జీవితంలో గమ్యాన్ని చేరటానికి పురుషులు పెళ్లి చేసుకుంటారు. జీవితాన్ని ఆరంభించడానికి స్త్రీలు పెళ్లి చేసుకుంటారు. - **ఎ. డుపూయ్**

★ మానవ నాగరికతను చాలావరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే! - **ఎమర్సన్**

★ పురుషులు అబద్ధాలాడటానికి జన్మిస్తే, వాటిని వినడానికి పుట్టారు స్త్రీలు - **జాన్‌గ్రె**

★ ఎవరు కాల్చినా ప్రతి తుపాకీ గుండు ఎవరో ఒక స్త్రీ హృదయాన్ని గాయం చేస్తుంది. - **ఇందిరాగాంధీ**

సాధ్యం

★ ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు. - **ఎల్లెన్ గ్లాస్గో**

స్నేహం

★ స్నేహం నిదానంగా వికసించేది. నెమ్మదిగా వర్ధిల్లేది ఒకరి నొకరు అర్థం చేసుకోవడం వల్ల - త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది. - **సిసిరో**

★ సృష్టిలో అతి గొప్పది - అత్యంత సుందరమైనది స్నేహం. - **ఎమర్సన్**

★ అల్ప జ్ఞానులు నిజమైన స్నేహాన్ని అర్థం చేసుకోలేరు. - **లాబ్రయిర్**

★ ఆహ్లాదమైన జీవితానికి కోటవంటిది స్నేహం ప్రేమించటము, ప్రేమించబడటం జీవితంలో అత్యంత మధురమైన అంశాలు. - **సిడ్నీ స్మిత్**

★ స్నేహం దైవదత్తం మానవుడికి దేవుడిచ్చిన వరాలన్నిటిలోకి ఉత్తమమైనది. - **బెంజిమిన్ డిస్రేలీ**

★ స్నేహం అనే పదం కంటపడగానే హృదయం స్పందిస్తుంది. - **అగస్టే నోబిరెల్**

★ ప్రేమ గుడ్డిది. ప్రేమలో విశ్వాసం ప్రధాన పాత్ర వహిస్తుంది. స్నేహంలో అవగాహన కీలక స్థానం పొందుతుంది. - **ఎబెల్ బొనార్డ్**

★ చిన్ననాటి మైత్రిని తలుచుకుంటే చాలు - హృదయం మధురంగా మూలుగుతుంది. ఒళ్లు గగుర్పొడుస్తుంది. హృదయమన్నది లేనివారికైనా నరాలు ఉప్పొంగుతాయి. - **బెంజిమిన్ డిస్రేలీ**

★ మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడటం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం - **సర్వేపల్లి రాధాకృష్ణన్**

★ స్నేహితుడిని సంపాదించుకోవడానికి ఏకైక మార్గం స్నేహితుడిగా ఉండటమే! - **ఎమర్సన్**

★ ఇష్టాన్ని మార్చుకో ! కాని, స్నేహితులను మాత్రం మార్చకు. - **వోల్టేర్**

★ నీ కంటే ఉత్తముడు కాని వ్యక్తితో స్నేహం చెయ్యకు. - **కన్‌ఫ్యూషియస్**

★ నీ గురించి పూర్తిగా తెలుసుకొని కూడా నిన్ను ప్రేమించే వ్యక్తే స్నేహితుడవుతాడు. - **ఇ. హబ్బర్డ్**

★ స్నేహితుడు లేని జీవితం సాక్ష్యంలేని మరణంలాంటిది. - **జి.బి.షా**

★ ఇంతకు ముందు ముగ్గురు స్నేహితులను కలిగి ఉండి, వారిని కోల్పోయిన వ్యక్తికి మీరు నాల్గవ స్నేహితునిగా ఉండకండి! - **లవాటర్**

★ స్నేహం చాలా పెళుసైనది - ఇతర పెళుసయిన అమూల్యమైన వస్తువుల పట్ల చూపే జాగ్రత్తే స్నేహం పట్ల కూడా చూపాలి. - **ఇటలీ సూక్తి**

★ స్నేహితునిగా ఉండటమే మంచి స్నేహితుడిని కలిగి ఉండేందుకు ఏకైక మార్గం అవుతుంది. - **ఆస్కార్ వైల్డ్**

స్వానుభవం

★ స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు. - **జాన్‌స్టువర్ట్ మిల్**

సాహచర్యం

★ పురుషుల సాహచర్యం లేని స్త్రీలు వాడిపోతారు. స్త్రీ సాహచర్యం లేని పురుషులు మూఢులవుతారు. - **చెహోవ్**

సిగ్గు

★ బట్టలు మాస్తేనూ - ఇల్లు మురికిగా ఉంటేనూ సిగ్గు పడతాం ! మరి మన మనోభావాలు మాసినపుడూ - స్వభావానికి మురికి అంటినపుడూ ఎందుకు సిగ్గుపడం ? - **మార్క్‌ట్వయిన్**

సుఖం

★ చెట్టు నీడలోని సుఖం తెలిసిన వాడు, గొడ్డలి పట్టుకొని కొమ్మలు కొట్టడు. - **జపాన్ సూక్తి**

★ సుఖం కోసం బైట వెతక్కు. అది నీలోనే ఉంది. - **భర్తృహరి**



హృదయం

★ పైపైన చూడ్డం కాదు. అంతరంగాన్ని మధించాలి. అదీ జిజ్ఞాసతో కూడి ఉండాలి. అప్పుడే ఏ 'విషయం యొక్క హృదయం' అయినా అవగతమవుతుంది. - **సంస్కృత సూక్తి**

హక్కు

★ కష్టాల్ని కోరి తెచ్చుకోవడం నీ సరదా అయితే తప్పకుండా తెచ్చుకో ! కానీ పక్క వారికి పంచిపెట్టడానికి నీకేం హక్కుంది ? - **కిప్లింగ్**

★ జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయ విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది. - **స్వామి శివానంద్**

హుందాతనం

★ మంచితనమే హుందాతనానికి నిదర్శనం - **టెన్నిసన్**

హోదా

★ గౌరవం అన్నది పదవులు హోదాలు పొందడంలో లేదు. పదవులు - గౌవవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది. అదే అసలైన హోదా. - **అరిస్టాటిల్**

★ మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది. - **ఫ్రాంక్లిన్**

హెచ్చించు

★ జీవితంలో మమతలు పెంచుకున్నవాడు, అదేకాలంలో మృత్యుభయాన్ని హెచ్చించుకుంటాడు. - **లావోస్టే**

హెడ్‌లైట్స్

★ ఇతరుల తప్పులు కార్ల హెడ్‌లైట్ లాంటిది. మీ తప్పుల కంటే కూడా అవి చాలా ఎక్కువగా తళతళమని మెరుస్తుంటాయి. - **హెచ్. కోచెన్**

సందర్భానుసారం సుభాషితాలు

★ ఒక మంచి పని చేసి ఊరుకో ! దాని బాగోగుల గురించి, చర్చించుకో వలసింది ఇతరులు. నీవు కాదు. - **పైథాగరస్**

★ ముందుగా తనతో తాను కరచాలనం చేసుకోవడం అనేది, మనిషన్న ప్రతివాడి బాధ్యత (తనను తానెరుగుట) - **హెన్రీవింక్లర్**

★ ఎంతటి సంప్రదాయ కుటుంబమైనా, అనుకోనివి కొన్ని హఠాత్తుగా జరుగుతాయి. - **ఛార్లెస్ డికెన్స్**

★ సైన్సు అనేది అగ్నిగుండం లాంటిది. దూరంగా ఉంటే బిగుసుకుపోతాం. దగ్గరగా ఉంటే భస్మమైపోతాం ! - **దేశాలి**

★ అధునికి వైద్యం శరీరాన్ని స్వస్థత పరచాలని చూస్తున్నది. నిజమే ! అయితే.... మనస్సూ - శరీరం ఒకటే ! మనస్సును వదిలేసి చేసే వైద్యం తీవ్ర పొరపాటు. - **ప్లేటో**

★ మనిషిలాగ జీవించి పని చేసేది జాతి. మనుషులతో ఏర్పడిన సట్టిదే జాతి - **జె.బి. హాలండ్**

★ ఎంతసైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా ! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి. ఫార్ములా స్థిరాస్తి. భాష చరాస్తి. - **ఐన్‌స్టయిన్**

★ తన పూర్వీకుల ఘనతమీద బతికే వారిని మృత వీరుల జాబితాలో చేర్చవచ్చు.
- లాసన్

★ లెక్కకి ఇంకేమీ లేనప్పుడే మనిషిని ఏళ్లతో లెక్కిస్తాం ! **- ఎమర్సన్**

★ పేరు ప్రతిష్ఠలు వీరోచిత కార్యాల పాలిటి అత్తరుతో సమానం.
- సోక్రటీస్

★ చేయడానికి చాలా సమయం పట్టేలా ఉందంటూ యుపత వదిలి పెట్టిన పనిని, వృద్ధాప్యం చేయడానికి సంసిద్ధ మవుతుంది.
- డబ్ల్యు. సోమర్ సెట్‌మామ్

★ వయసును పెంచుకోవడం అనే చెడు అలవాటును కలుగజేసేటందుకు కావలసిన తీరిక, పనులతో సతమతమయ్యే వ్యక్తి వద్ద ఉండదు.
- ఆండ్రే మొరోస్

★ కొంతమంది గొప్ప వారుగా పుడతారు. కొంతమంది గొప్పతనాన్ని సాధిస్తారు. మరికొంతమందికి గొప్పదనం ఆపాదించబడుతుంది. **- షేక్స్పియర్**

★ చెప్పడానికి ఏమీ లేనపుడు, మాటల తొడుగు తొడగకుండా, గైర్ హాజర్ కాగల వ్యక్తి నిజంగా ధన్యుడు. **- జార్జి ఎలియట్**

★ ఏదో ఒకదాన్ని కోరుకుంటున్నంత వరకు మనిషి ముసలివాడు కాడు.
- జీన్‌రోస్టాండ్

★ సహవాసాల ద్వారా అవినీతికి పాల్పడే అవకాశం ఉన్నట్లే, పుస్తకాల ద్వారా కూడా ఉంది. **- హెన్రీ ఫీల్డింగ్**

★ మనిషి తాను నివసించగల జీవితం అంత గొప్పవాడు. **- సి.ఇ. ఫ్లైన్స్**

★ రాయి నీళ్లలో లెక్కలేనన్ని సంవత్సరాలు ఉండగలదు. అయినా నీరు రాయిని చీల్చుకుని దాని లోపల ప్రవేశించదు. కాని నీరు తగిలిన మరుక్షణమే బంకమన్ను ముద్దగా మారగలదు. అట్లే బలమైన విశ్వాసం గల వ్యక్తి హృదయాన్ని కష్టనష్టాలేవీ ప్రభావితం చెయ్యలేవు. బలహీనమైన నమ్మకం గల వ్యక్తి ఏ చిన్న కష్టం వచ్చినా చలించి పోతాడు.
- రామకృష్ణ పరమహంస

★ వెలిగే దీపమే ఇతర దీపాలనూ వెలిగించగలదు. నిరంతరం నేర్చుకునేవారే ఇతరులకూ నేర్పగలరు. **- రవీంద్రుడు**

★ శక్తి నివ్వని చదువంటూ ఏదీ లేదు. **- రాల్ఫ్ వాల్డో ఏమర్సన్**

★ తనకంటే చిన్నవారిని ఆదరించడం ద్వారా, ఒక పెద్ద మనిషి తన గొప్ప తనాన్ని ప్రదర్శిస్తాడు. **- థామస్ కార్లయిల్**

★ తమలో తమకు అభిప్రాయ భేదాలున్నాయనుకోండి ! ఆ ఇంట్లో వాళ్లు ఒకటిగా ఉండలేరు. **- అబ్రహాం లింకన్**

★ పనిచేస్తున్న ఆవిరి ఎలాంటి శబ్దాన్నీ చేయదు. తప్పించుకు వెళ్తున్న ఆవిరే విపరీతమైన శబ్దాన్ని చేస్తుంది. **- జేమ్స్ ఎలెన్**

★ మీరు విసుగు చెందినట్లు ముఖం వేలాడేస్తేనే మీరు విసుగు చెందుతారు. మీరు శక్తిని చూపగలిగితే మీరు ఉత్సాహంగా ఉండగలరు కూడా ! అంతా భావనలోనే ఉంది. **- సిడ్నీ స్మిత్**

అత్యుత్తమాలు

★ ఉత్తమ అధ్యాపకుడు - అనుభవం
ఉత్తమ పుస్తకం - జీవితం
ఉత్తమ పాఠం - సహనం
ఉత్తమ ఆశ్రయం - నిజం
ఉత్తమ ఆహారం - సదాలోచన
ఉత్తమ వస్త్రధారణ - చిర్నవ్వు
ఉత్తమ బంధుత్వం - ప్రేమ
ఉత్తమ కాలక్షేపం - కర్తవ్యనిర్వహణ **- హార్‌సుఖ్‌షా**

★ అందరి ముందూ ప్రేమను వ్యక్తపరిచే వాడు చాలా తక్కువగా ప్రేమిస్తాడు.
- షేక్స్‌పియర్

★ విశ్రాంతి, ఉపవాసం అన్ని మందుల కంటె మంచివి. **- హెచ్.బి. జోస్**

★ ఎక్కడ - మనసు నిర్భయం ఉంటుందో........
ఎక్కడ - మనుషులు తలెత్తుకు తిరుగుతారో.........
ఎక్కడ - జ్ఞానం విరివిగా వికసిస్తుందో...........
ఎక్కడ - సత్యాంతరాళంలోంచి బైటికి వాక్కు రాగలదో.....
ఎక్కడ - నిర్జీవమైన ఆచారాల ఎడారిలో స్వచ్ఛమయిన బుద్ధి ప్రవాహం ఉంటుందో....

ఎక్కడ - అలసట ఎరుగని శ్రమ తన బాహువుల్ని పరిపూర్ణత వైపు సారిస్తుందో ....

అలాంటి 'స్వేచ్ఛా స్వర్గమే' నా అభిమతం. *- రవీంద్రనాధ టాగూరు*

* శాంతి అంతరంగం నుండే వస్తుంది. దాన్ని బైట కోరకు. *- బుద్ధుడు*
* అలవాట్లు మనం ఉపయోగించే చేతికర్ర వలె ఉండాలి. కానీ ఆధారపడే ఊత కర్రలుగా ఉండకూడదు. *- ఎ.జి. గార్డెనర్*
* నా స్వానుభవాన్ని బట్టి ఒక విషయం నిస్సంశయంగా చెప్పగలను. సత్యం కంటే భిన్నమైన దైవం వేరే లేదు. అహింసను సంపూర్ణంగా అవలంబించడం ద్వారానే సత్యాన్ని సాక్షాత్కరించుకోగలం ! *- మహాత్మాగాంధీ*
* నీవు ఏం మాట్లాడాలో ముందుగా ఆలోచించుకో ! కానీ ఆలోచించినదంతా మాట్లాడకు. ఆలోచనలు మాత్రమేనీవి. బయటపెడితే మాత్రం అవి 'నీవు' కావు. *- డిలాని*
* మొగ్గ మంచు జల్లుతో కూడిన రాత్రిని కోరుకుంటుంది. కానీ, వికసించే పుష్పం స్వేచ్ఛకు, ప్రభాత కిరణ స్పర్శకు పులకితమవుతుంది. *- టాగూర్*
* గ్రంధాలయాలు ప్రపంచానికి కిటికీలు. గ్రంధాలయాల్లేని ఊళ్లు అజ్ఞానాంధకార కూపాలు. *- చిలకమర్తి*
* మానవుని జీవితాన్ని అన్నిటికంటే మిన్నగా శాస్త్రీయ విజ్ఞానమే విప్లవాత్మకంగా మార్చేసిందని, ఇంతవరకు అజ్ఞానంలో ఉండిపోయిన ఒక కొత్త ప్రపంచానికి ద్వారాలను తెరిచిందని నా విశ్వాసం *- నెహ్రూ*
* పేదల కొరకు ఎవడు పరితపించునో వాడే మహనీయుడు. *- వివేకానంద*
* సాహిత్యం అకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం - గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం. *- అబిగైల్ ఆడమ్స్*
* ఖర్చు విషయంలో రెండు రకాల వాళ్లు కన్పిస్తున్నారు. కలకాలం ఇక్కడే ఉండిపోతామని విపరీతమైన పొదుపుతో కూడబెట్టేవారు; మర్నాడు ఉంటామో ఉండమో అనేది తెలీక విరజిమ్మేవారు. *- అరిస్టాటిల్*

గొప్ప గుణాలను గురించి ఆణిముత్యాల్లాంటి సూక్తులు

* అందం కంటిని మాత్రమే ఆకట్టుకుంటుంది. కాని సౌశీల్యం హృదయాన్నే దోచుకుంటుంది. *- రామకృష్ణ పరమహంస*
* ఒక్కోసారి మనం చేయగలిగే పనుల కన్నా, చేయలేని పనులు తెలుసుకోవడం చాలా అవసరం. *- డిజరైలి*
* చేతులు మురికిగా ఉన్నప్పుడు, మురికి నీటిలోనైనా చేతులు కడుక్కోవడం తప్పేమీ కాదు. *- నీషే*
* అశ్రద్ధ అనేది మానవుడిని లోతైన అగాధంలోకి నెట్టేస్తుంది. *- వివేకానంద*
* మన అజ్ఞానాన్ని తెలుసుకోవడమే నిజమైన విజ్ఞానం *- సర్వేపల్లి రాధాకృష్ణన్*
* విచక్షణ జీవితానికి ఉప్పుకారం వంటిది. అది మన దగ్గర ఉన్నప్పుడే, ఇతరులకు రుచికరమైన సాన్నిహిత్యాన్ని ఇవ్వగలం ! *- షేక్స్‌పియర్*
* ప్రశాంతమైన మనస్సు విలువైన మూలధనం *- స్వామి శివానంద*
* ఆత్మ విశ్వాసం కలిగిన కొందరి చరిత్రే, ప్రపంచ చరిత్ర. *- స్వామి వివేకానంద*
* కృతజ్ఞత యొక్క నిజ స్వరూపం - కనుకొలకుల్లో నిలిచిన అశృవులు మాత్రమే ! మాటల్తో వ్యక్తం చేయడం అనేది. కేవలం లాంఛనప్రాయం అన్నమాట !. *- ప్రేమ్‌చంద్*
* అనుభవం ఉత్తమ బోధకుడు. అయితే ఈ పాఠశాలకు చెల్లించే రుసుం అధికం. *- ఆంగ్లసూక్తి*
* ఎంతో బుద్ధి హీనుడైతే తప్ప, ఒకే గోతిలో రెండుసార్లు పడడు. *- టర్కీసూక్తి*
* నవ్వేవాడిని చూసి రోగం పారిపోతుంది. *- ఐర్లండ్ సూక్తి*
* 'ఏదో అక్కడ ఉన్నాంలే' అనిపించుకొనే కంటే, మన ఉనికి తెలియబరచడం అనేది ఇంకా గొప్పది *- మాల్కమ్ ఫోర్బ్స్*

★ మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢ చిత్తము, సింహ బలము వాటంతట అవే సమకూరతాయి. **- థామస్ పుల్లర్**

★ ఆయా కార్య కారణాలను తెలిసినవాడు అత్యంత సంతోషాన్ని పొందుతాడు. **- వెర్జిల్**

★ మహత్తర కార్యాలను సాధించాలే గాని, వాటి మంచి చెడులను గురించి వితర్కించరాదు. **- ఫిలిప్‌మాసింగర్**

★ గతాన్ని గుర్తుపెట్టుకోనివారు, తిరిగి గతాన్ని అనుభవించవలసి వస్తుంది. **- జార్జి శాంతాయన్**

★ వేలాది వ్యర్థమైన మాటల కన్నా, విన్నంతనే శాంతినీ – కాంతినీ ప్రసాదించే మాట ఒక్కటి చాలు ! **- గౌతమబుద్ధ**

★ విజయం మేధావిని వినయవంతుడ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్య పరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది. **- స్వామి వివేకానంద**

★ అన్నింటినీ మించిన విజయం – ఆత్మ విజయం **- ప్లేటో**

★ మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు. **- ఫిలిప్ మాసింగర్**

★ నీకు విజయం అవసరం. లేకుంటే, దాన్నే 'లక్ష్యం'గా చేసుకోకు ! నువ్వు నమ్మినదీ – ప్రేమించినదీ చేసుకుంటూ పోతూండు ! విజయం దానంతట అదే సహజంగా నీ దారిలోకి వస్తుంది. **- డేవిడ్ ఫ్రాస్ట్**

★ జ్ఞానమే శక్తి **- బేకన్**